# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 23, ఆగష్టు 2025 | 16 పేజీలు




మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధరఖాస్తులు చేసుకునే వీలుగా అందరికి అందుబాటులో మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉందనుకున్న మీసేవా కేంద్రాలు ఇప్పుడు అడ్రస్‌లు మార్చుకొని జిల్లా కేంద్రానికి తరలిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మీసేవా కేంద్రాలను జిల్లా కేంద్రానికి తెచ్చుకోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ధరఖాస్తులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్క ధరఖాస్తు చేసుకోవాలంటే వారు సుదూర ప్రాంతానికి రావాల్సి వస్తుందని ధరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు.

జిల్లా కేంద్రానికి చేరుతున్న కేంద్రాలు




## మీసేవా కేంద్రాలు
# అస్తవ్యస్తం

- అరకిలోమీటరు పరిధిలోనే ఆరు మీసేవా కేంద్రాలు
- అడ్రస్ ఒక దగ్గర.. మీసేవా కేంద్రం మరొక్క చోట ఏర్పాటు
- ఇబ్బందులకు గురవుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు
- ప్రజలను దోచుకుంటున్న మీసేవా కేంద్రాలు
- అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న ప్రజలు

యథేచ్ఛగా అనుమతులు ఇస్తున్న సంబంధిత అధికారులు

2 లో..

## ములుగు జిల్లా సుందరీకరణ పై మంత్రి
# సీతక్క ఫోకస్

రూ. 7 కోట్ల 14 లక్షలతో పనులు

2వ దశలో గట్టమ్మ, బండారుపల్లి జంక్షన్, తాడువాయిలో పనులు.. జంగాలపల్లి వై జంక్షన్‌లో పర్యాటకులను ఆకర్షిస్తున్న కూడలి సుందరికరణ పనులు

ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త : ములుగు జిల్లా టూరిజం శాఖకు ఆయువుపట్టుగా మారిందనడానికి ఈ జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలే అందుకు నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా సుందరీకరణ పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు.

2వ పేజీలో...



# నేడు పొలాల అమావాస్య..



కంద మొక్కకు తొమ్మిది పసుపు కొమ్ములు కట్టి పూజించడం అనవాయితీ.. శివుడి పూజ, దానం-ధర్మాలు, పిండప్రదానం శుభప్రదం.. పిల్లలు ఆరోగ్యంగా ఉండటం, ఆయుష్షు పెంచడం ఈ పండుగ ఉద్దేశ్యం

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : శ్రావణ మాసం వచ్చే చివరి అమవాస్యను 'పొలాల అమావాస్య'గా పిలుస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాలు, ఎద్దులు రంగులతో అలంకరించి రైతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నేడు తెల్లవారుజామున నుంచి ఉదయం 11గంటల వరకు పూజ చేయడం మంచిది. సూర్యోదయ సమయంలో అమావాస్య తిథి ఉండడం వలన ఆగష్టు 23నే ప్రధాన పూజాదినంగా పండితులు చెబుతున్నారు. పొలాల అమావాస్య రోజున సంతాన ఆయుష్షు కోసం, పిల్లల ఆరోగ్యానికి మంగళగౌరీ లేదా సంతాన లక్ష్మీ దేవిని పూజిస్తారు.

2వ పేజీలో...

## అధికారులు నిర్లక్ష్యం వహిస్తే
# కఠిన చర్యలు

విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్‌లలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ విద్య,వైద్యం,సంక్షేమ హాస్టల్ లలో పారదర్శకత కోసం ఎప్పుడు పరితపిస్తుంటారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో విద్యా, వైద్యం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీటవేసే జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్‌లలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

16వ పేజీలో...



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

# మీసేవా కేంద్రాలు

# అస్తవ్యస్తం

- అరకిలోమీటరు పరిధిలోనే ఆరు మీసేవా కేంద్రాలు
- అడ్రస్ ఒక దగ్గర.. మీసేవా కేంద్రం మరొక్క చోట ఏర్పాటు
- ఇబ్బందులకు గురవుతున్న గ్రామీణ ప్రాంత ప్రజలు
- యథేచ్ఛగా అనుమతులు ఇస్తున్న సంబంధిత అధికారులు
- ప్రజలను దోచుకుంటున్న మీసేవా కేంద్రాలు
- అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న ప్రజలు

## జిల్లా కేంద్రానికి చేరుతున్న కేంద్రాలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధరఖాస్తులు చేసుకునే వీలుగా అందరికి అందుబాటులో మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉందనుకున్న మీసేవా కేంద్రాలు ఇప్పుడు అడ్రస్‌లు మార్చుకొని జిల్లా కేంద్రానికి తరలిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మీసేవా కేంద్రాలను జిల్లా కేంద్రానికి తెచ్చుకోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ధరఖాస్తులు చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక్క ధరఖాస్తు చేసుకోవాలంటే వారు సుదూర ప్రాంతానికి రావాల్సి వస్తుందని ధరఖాస్తు దారులు ఆరోపిస్తున్నారు. సంబందిత శాఖ అధికారులతో కుమ్మక్కై అడ్రస్‌లో మార్చుకుంటున్నారు. మీసేవా కేంద్రం అడ్రస్ ఒక చోటు ఉంటే వారు నడిపిస్తున్న సెంటర్ మరోచోట ఉంటుంది. సంబందిత అధికారుల తొడ్పాటుతోనే ఇదంతా జరుగుతుందని ప్రజానీకం తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.




### అరకిలోమీటరులోనే ఆరు మీసేవా కేంద్రాలు:

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని నెహ్రూసెంటర్‌లో గతంలో రెండు/మూడు మీసేవా కేంద్రాలు ఉండగా ఇప్పుడు అవి ఆరుకేంద్రాలు ఏర్పడ్డాయి. అర కిలోమీటరులో ఆరు మీసేవా కేంద్రాలను పెట్టుకోవడానికి ఎలా అనుమతులు ఇచ్చారని ప్రజానీకం సంబందిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ఒక కిలోమీటరుకు ఒక మీసేవా కేంద్రం చొప్పున ఉండాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు అరకిలోమీటరులోనే ఆరు మీసేవా కేంద్రాలు ఇవ్వడంలో ఆంతర్యం ఏంటని, వారిరువురి మద్య లోసు గులు ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న మీసేవా కేంద్రాలు జిల్లా కేంద్రంలో అరకిలో మీటరులోనే ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు తీవ్రస్థాయిలో ద్వజ మెత్తుతున్నారు.

### ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకే మీసేవా కేంద్రాలు:

జిల్లాలో అనేకమంది నిరుద్యోగులు ఎటువంటి పనులు లేక హైద్రాబాద్‌కు వలస పోతుంటే ఇక్కడి అధికారులు మాత్రం ఉద్యోగుల కుటుంబాలకు చెందిన వారికి మీసేవా కేంద్రం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని నిరుద్యోగులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఉద్యోగాలు ఉన్న వారు వారి భర్త/ భార్య లకు మీసేవా కేంద్రాలు ఇప్పించుకోవడంలో ఉన్నతా ధికారులను సైతం బొల్తా కొట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. ఆయా కార్యాలయాల్లో ఉద్యోగాలు చేసే వారు తమ పై అధికారులతో లోపాయకర ఒప్పందాలతో మీసేవా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారని బహిరంగంగానే విమర్శలు వస్తున్నా యి. ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబాలకు చెందిన మీసేవా కేంద్రాలను వెంటనే రద్దు చేసి నిరుద్యోగులకు కేటాయించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

### అడ్రస్‌లు ఒకచోటు కేంద్రాలు మరోచోట

జిల్లాకేంద్రంలో ఇప్పటికే అనేక మీసేవా కేంద్రాలు వెలసినా వాటి అడ్రస్‌లు ఉన్న చోట ఉండకుండా మరోచోట మీసేవా సెంటర్లను నడిపిస్తున్నారు. ప్రభుత్వ నిబందనల ప్రకారం ఎక్కడైతే మీసేవా కేంద్రం మంజూరు అవుతుం దో అక్కడే ఉండాలనే నిబందన ఉన్నప్పటికీ సంబందిత అధికారులు నిబందనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా అడ్రస్‌లు మార్చి అనుమతులు ఇవ్వడ ంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మీ సేవా కేంద్రాలు మార్చడంలో మీసేవా ఆపరేటర్లకు, సంబందిత అధికారుల మద్య లోపా యకార ఒప్పందాలు ఏంటని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### ఈడిఎం వివరణ

మీసేవా కేంద్రాలు ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు ఇవ్వలేదని అన్నారు. కిలోమీటరుకు ఒక మీసేవా ఉండాలనే నిబందన ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు మీసేవా కేంద్రాలను మార్చు కోవచ్చున్నారు.

### ములుగు జిల్లా సుందరీకరణ పై మంత్రి

# సీతక్క ఫోకస్


**రూ. 7 కోట్ల 14 లక్షలతో పనులు**

**2 వ దశలో గట్టమ్మ, బండారుపల్లి జంక్షన్, తాడువాయిలో పనులు**

**జంగాలపల్లి వై జంక్షన్‌లో పర్యాటకులను ఆకర్షిస్తున్న కూడలి సుందరికరణ పనులు**

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా టూరిజం శాఖకు ఆయువుపట్టుగా మారిందనడానికి ఈ జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలే అందుకు నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా సుందరీకరణ పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఆమె ప్రత్యేక శ్రద్ధతో ములుగు జిల్లాలో చేపట్టే సుందరీ కరణ పనులకు గాను రూ. 7 కోట్ల 14 లక్షలు నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ఈ నిధులను వెచ్చించి ములుగు గట్టమ్మ వద్ద, జంగాలపల్లి వై జంక్షన్, పసర నుండి మేడారం వెళ్లే కూడలి వద్ద, తాడువాయి వద్ద, జంగాలపల్లి వై జంక్షన్ వద్ద సుందరీ కరణ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. మొదటి దశలో జంగాలపల్లి వై జంక్షన్ వద్ద సుందరీ కరణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఈ వై జంక్షన్ లో డమరుకము, మండపము, ఏనుగులు ఏర్పాటు చేయడంతో ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిత్యం ములుగు జిల్లా పర్యాటక ప్రాంతానికి వచ్చే పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి దశలో వై జంక్షన్ తో పాటు గట్టమ్మ దేవాలయం వద్ద ములుగు ఎంట్రీ ఆర్చి నిర్మాణము, మల్లూరు, మేడారం, బొగత, వివిధ రకాల అడవి జంతువులను విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. ఘట్టమ్మతోపాటు, ములుగు పట్టణంలో బండారుపల్లి జంక్షన్ వద్ద ఐ లవ్ ములుగు, పసర నుండి మేడారం వెళ్లే ఆర్చి వద్ద సమ్మక్క కత్తి పట్టుకున్న విగ్రహము, తాడ్వాయి వద్ద భక్తులకు స్వాగతం పలికే నిర్మాణలు చేపట్టనున్నారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్, అంబేద్కర్ స్టాచ్ వద్ద ప్రత్యేక ఆకర్షణ తో కూడిన పలు నిర్మాణాలు చేపట్టనున్నారు. పనుల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఈఈ ములుగు జిల్లా సుందరీకరణ పనులలో మొదటి దశలో జంగాలపల్లి వై జంక్షన్ వద్ద చేపట్టిన పనులను మంత్రి సీతక్క ఆదేశంతో, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచనలతో ములుగు పంచాయతీరాజ్ శాఖ ఈఈ వరికుప్పల అజయ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యవేక్షణ చేసి పనులు పూర్తి చేశారు. రెండవ దశ మూడవ దశలలో మిగతా బ్యాలెన్స్ పనులను చేపట్టి పూర్తి చేయనున్నారు.







# నేడు పొలాల అమావాస్య..

**కంద మొక్కకు తొమ్మిది పసుపు కొమ్ములు కట్టి పూజించడం అనవాయితీ**

**శివుడి పూజ, దానం-ధర్మాలు, పిండప్రదానం శుభప్రదం**

**పిల్లలు ఆరోగ్యంగా ఉండటం, ఆయుష్షు పెంచడం ఈ పండుగ ఉద్దేశ్యం**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** శ్రావణ మాసం వచ్చే చివరి అమవాస్యను 'పొలాల అమావాస్య'గా పిలుస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాలు, ఎద్దులు రంగులతో అలంకరించి రైతులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. నేడు తెల్లవారుజామున నుంచి ఉదయం 11గంటల వరకు పూజ చేయడం మంచిది. సూర్యోదయ సమయంలో అమావాస్య తిథి ఉండడం వలన ఆగష్టు 23నే ప్రధాన పూజాదినంగా పండితులు చెబుతున్నారు. పొలాల అమావాస్య రోజున సంతాన ఆయుష్షు కోసం, పిల్లల ఆరోగ్యానికి మంగళగౌరీ లేదా సంతాన లక్ష్మీ దేవిని పూజిస్తారు. సాంప్రదాయంగా తెల్లవారుజామునే లేచి ఇంటిని శుభ్రంగా చేసి, కంద మొక్కను పూజించడం, తొమ్మిది పసుపు కొమ్ములు కట్టి, విభిన్న వంటకాలు చేసే నైవేద్యంగా సమర్పించడం వంటి పూజా కర్మలు నిర్వహిస్తారు. పొలాల అమావాస్య రోజున పూర్వీకులను స్మరించుకుంటూ పిండ ప్రదానం చేయడం కూడా ముఖ్యంగా చేస్తారు. ఈపండుగ యొక్క ప్రధాన ఉద్దేశ్యం పిల్లలు ఆరోగ్యంగా ఉండటం కోసం, వారి ఆయుష్షు పెరగాలని ప్రార్థించడమే. పొలాల అమావాస్య రోజున శివుడి పూజ, దానం-ధర్మాలు, పిండప్రదానం వంటివి యథాశక్తిగా చేయడం శుభప్రదంగా భావిస్తారు. ఈయొక్క అమావాస్యను 'శ్రావణ అమావాస్య' లేదా 'శని అమావాస్య' అని పిలుస్తారు. పొలాల అమావాస్య పూజను చేసే మహిళలు ఉదయం తొందరగా లేచి స్నానం చేసి సంకల్పం చేయాలి. పూజ పూర్తయ్యే వరకు ఉపవాసం పాటించాలి. ఇంట్లోని పూజా గదిని శుభ్రపరిచి నిత్యపూజా కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. పూజా సమయంలో కంద మొక్కను గదిలో ఉంచి, దానిపై తొమ్మిది పసుపు కొమ్మలు కట్టాలి. మొదట వినాయకుడిని ఆరాధించి, ఆ తర్వాత కంద మొక్కలోకి మంగళగౌరీ దేవిని లేదా సంతానలక్ష్మీ దేవిని ఆహ్వానించి, షోడశోపచార పద్ధతిలో పూజించాలి. ఐదు రకాల పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించడం అనావాయితీ. పూజ అనంతరం వ్రతకథను భక్తిశ్రద్ధలతో వినడం లేదా చదవడం తప్పనిసరి. ఈపర్వదినాన ముత్తైదువులకు వాయనం ఇవ్వడం ఎంతో ముఖ్యంగా భావిస్తారు. పూజ పూర్తయిన తర్వాత భక్తులు తాంబూల దానం చేసి, ధానధర్మాలు చేయడం ఆనావాయితీగా ఉంది, ఆ తర్వాత దేవునికి సమర్పించిన ప్రసాదాన్ని స్వీకరించి ఉపవాస విరమణ చేయాలి.

### -కంద మొక్క ప్రాధాన్యత..

పూజలో ఉపయోగించిన కంద మొక్కను మరుసటి రోజు ఇంటి ఆవరణలో లేదా పూల కుండీల్లో నాటడం శుభప్రదంగా పరిగణిస్తారు. ప్రతిరోజూ నీరు పోస్తూ ఆ మొక్కను సంరక్షించాలి. కొద్ది రోజుల్లో ఆ మొక్క పక్కన కొత్త పిలకలు వస్తాయి. ఇది శుభ సూచకంగా భావించబడుతుంది. సంతానం లేని వారికి ఈ పిలకలు రావడం పిల్లల కలిసొచ్చే అవకాశంగా పరిగణిస్తారు. ఇప్పటికే పిల్లలు ఉన్నవారికి వారిలో శ్రేయస్సు, అభివృద్ధి కలుగుతుందని నమ్మకం ఉంది.

### -వ్రత ప్రాముఖ్యత..

పురాణాల్లో పొలాల అమవాస్య వ్రతానికి సంబంధించిన కథలు చెప్పబడ్డాయి. ఒక బ్రాహ్మణ స్త్రీ పొలాల అమావాస్య వ్రతం చేసి, చనిపోయిన తన పిల్లలను తిరిగి పొందినట్లు వర్ణన ఉంది. ఈకారణంగా పొలాల అమావాస్యను మహిళలు అత్యంత విశ్వాసంతో ఆచరిస్తారు. ఈ వ్రతం చేయడం వలన పిల్లలు వ్యాధుల భారిన పడకుండా కాపాడబడతారని కూడా విశ్వసిస్తారు.



# సుచరిత మృతిపై విచారణ జరిపించాలి

**-మృతురాలి కూతురు సుక్షితతో పాటు ఎంఆర్‌పిఎస్ డిమాండ్**

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



పట్టణంలోని సబ్‌జైలులో మహిళా ఖైది పెండ్యాల సుచరిత మృతిపట్ల న్యాయవిచారణ జరిపి జైలు సూపరిండెంట్‌పై చర్యలు తీసుకోవాలని మృతురాలి కూతురు, ఎంఆర్‌పిఎస్ నాయకులు శుక్రవారం స్థానిక ఆర్డీవో ఉమారాణికి వినతిపత్రం అందించారు. సుక్షిత ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మా తల్లి సుచరితను ఈ నెల 12న హన్మకొండ సుబేదారి పోలిస్టేషన్ పోలిసులు వ్యబిచార నేరంపైన తీసుకుపోయి 13వ తేదిన నర్సంపేట మహిళా సబ్‌జైలుకు తరళించారన్నారు. మా తల్లి జైలులో అడుగు పెట్టిన నాటి నుండి జైలు అధికారిని లాఠితో కొట్టినట్లు ఆహారం పెట్టకుండా మానసికంగా హింసించి అనారోగ్యం పాలు కావడానికి కారకురాలైందన్నారు. ఆసుపత్రికి తీసుకుపోవడంలో నిర్లక్ష్యం వహించారని ఏడు రోజుల పాటు చిత్ర హింసలు గురి చేసిందని తోటి మహిళా ఖైదిల ద్వారా తెలిసిందన్నారు. బెయిల్ వస్తుందని ఎదురు చూసిన క్రమంలో ఈ నెల 21న మా తల్లి కడుపునొప్పి వస్తుందని సూపరిండెంట్‌కు చెబితే మీరు హత్యలు చేసే వారు మీకు ఎక్కుడు కడుపు నొప్పి లేస్తుందని పట్టించుకోలేదన్నారు. దీంతో ఆసుపత్రిలో చేర్పించిన తర్వాత మృతిచెందిందన్నారు. మా తల్లి మృతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించి, జైలులో ఉన్న సీసీ పుటేజిలు పరిశీలించాలని జైలు అధికారుల నిర్లక్ష్యం వల్లనే మా తల్లి మృతిచెందిందని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఆమెతో పాటు ఎంఎస్‌పి పార్టీ ఆంధ్ర అధ్యక్షులు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి వై.కే.విశ్వనాథ్‌మాదిగ, జాతీయ నాయకుడు ఆనందరావు మాదిగ, వేల్పుల సూరన్న, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్‌మాదిగ, తడుగుల విజయ్‌మాదిగ, కట్ల రాజశేఖర్‌మాదిగ, నర్సంపేట మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కొడారి రవిమాదిగ, మైసి శోభన్‌మాదిగ తదితరులు ఉన్నారు.




## విలేకరుల ముసుగులో బెదిరింపులకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

తొర్రూరు ఆగస్టు 22 ప్రభాతవార్త

విలేకరులమని బెదిరింపులకు పాల్పడుతూ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తొర్రూర్ ఎస్సై జి ఉపేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిందితులు  పంతం విజయేందర్, వెలిశాల శ్యామ్ లు  ఇద్దరు నిందితులు డబ్బులు సులువుగా సంపాదించే దురుద్దేశ్యంతో, గత కొంత కాలంగా విలేకరులమని బెదిరిస్తు, తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఫెడరేషన్ తరుపున, తొర్రూర్ మండల పరిధిలోని మరియు చుట్టూ ప్రక్కల మండలాల పరిధిలోని గవర్నమెంట్ మరియు ప్రయివేటు విధ్య సంస్థల యాజమాన్యాల నుండి బలవంతంగా నగదు మరియు ఫోన్ పే రూపాలలో డబ్బు వసూలు చేస్తూ, ఈ క్రమంలోనే ఈ మధ్య కాలంలో మార్వాడీ ల మీద జరుగుతున్న వ్యతిరేకతను ఆసరాగా తీసుకొని, ఎలాగూ మేము విలేకరులమని చాలా మందికి తెలుసు కాబట్టి, జిల్లా పరిధిలోని కొన్ని విధ్య సంస్థల యాజమాన్యాల నుండి బలవంతపు డబ్బు వసూలు చేయాలని నిర్ణయించుకొని, దానికి అనుకూలంగా ఇద్దరూ తెలంగాణ స్టూడెంట్ యూనియన్ ఫెడరేషన్ తరుపున "మార్వాడీ గో బ్యాక్" ఉద్యమం నడుపుతున్నామని, ఉద్యమం నడుపుటకు గాను డబ్బు వసూలు కావాలని,గురువారం, పంతం విజేందర్, విజయేందర్ , వెలిశాల శ్యామ్ ఇద్దరూ కలిసి తొర్రూర్ లోని, అభ్యాస్ స్కూల్ కి వెళ్ళి, కేతిరెడ్డి నరేష్ రెడ్డితో, మీరు గనుక డబ్బు ఇవ్వలేదనుకో, ఏదో విధంగా మీ స్కూల్ మూసివేయిస్తామని, మీ గురించి స్కూల్ గురించి చెడుగా ప్రచారం చేస్తామని బెదిరించగా, కేతిరెడ్డి నరేష్ రెడ్డి  ఇద్దరికీ కలిపి రూ. 5000/ లను ఫోన్ పే చేశా డు. అదేవిధంగా పట్టణ కేంద్రంలో ని సిద్ధార్థ స్కూల్, వికాస్ స్కూల్, రత్న స్కూల్, శ్రీ. సావియో స్కూల్, నలందా స్కూల్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ,మహబూబాబాద్ జిల్లా పరిధిలోని పలు విధ్యా సంస్తల యాజమాన్యాలను బెదిరించి, వారి నుండి కూడా బలవంతంగా డబ్బులు వసూలు చేసినారు. కావున పంతం విజేందర్,  మరియు వెలిశాల శ్యామ్ పై చట్టరీత్యా తగిన చర్య తీసుకోవాలని, అభ్యాస్ స్కూల్ యాజమాన్యం అయిన కేతిరెడ్డి నరేష్ రెడ్డి  ఇచ్చిన ధరఖాస్తు మేరకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, పై ఇద్దరి నిందితులను రిమాండ్ కి తరంచడం జరిగినదని తొర్రూరు ఎస్సై  ఉపేందర్ తెలిపారు.

## ఉత్సాహంగా సాగిన కృష్ణుడి ఊరేగింపు

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండల కేంద్రంలో చేపట్టిన శ్రీకృష్ణభగవానుడి ప్రతిమ ఊరేగింపు వేడుకలు శుక్రవారం ఉత్సాహంగా కొనసాగాయి. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం ఉప్పరపల్లి రోడ్డులో శ్రీకృష్ణభగవానుడి ప్రతిమను ఏర్పాటు చేశారు. ఈ నెల 7న చేపట్టిన కృష్ణుడి ప్రతిష్టాపన అనంతరం భగవంతుడికి నిత్యం పూజలు నిర్వహించారు. భగవద్గీత శ్లోక పారాయణం వంటివి జరిపారు. అనంతరం చివరి రోజు కృష్ణుడి ఊరేగింపు వైభవంగా కొనసాగింది. భక్తులు తరళివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్దాంత ప్రభోద సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఓంప్రకాష్ ఆచారి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సభ్యులు కిరణ్‌ఆచారి, శరత్, హనుమయ్య, కట్టయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పేరుకుపోతున్న చెత్త పట్టించుకోని గ్రామపంచాయతీ

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

చెత్తాచెదారం పేరుకుపోతున్నా గ్రామ పంచాయతీ మాత్రం పట్టించుకోవడం లేదని మండలంలోని జల్లి గ్రామానికి చెందిన నూనె భాస్కర్, యాట సుధాకర్, కొర్ర మోహన్, అంబాల ప్రవీణ్‌లు అన్నారు. ఈ మేరకు గ్రామంలో నిలిచిన మురుగు నీటి కాల్వలు చెత్తాచెదారాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి పూర్తి స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు లేక అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. పలు వాడలలో గేట్‌వాల్స్ లీకై చెత్తాచెదారం పేరుకుపోయి ప్రజలు వ్యాదుల భారిన పడుతున్నారన్నారు. కనీసం రోడ్లు, కాల్వల వెంట బ్లీచింగ్ ఫౌడర్ చల్లిన దాఖలాలు లేవన్నారు. ఇంచార్జి కార్యదర్శితో ఇక్కట్లు పడుతున్నందున ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయి కార్యదర్శి ఉండేలా చూడాలని అన్నారు.



## ఉప్పరపల్లి పాఠశాలలో స్క్రీనింగ్ పరీక్షలు

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కిషోర రక్ష కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. వారికి హిమోగ్లోబిన్ బ్లడ్‌గ్రూప్ వంటి తదితర పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు.  ఇంచార్జి హెచ్‌ఎం సంతోష్‌కుమార్, వైద్య సిబ్బంది వెంకటరెడ్డి, లింగమూర్తి, రమ, లత, శాహీన్, రాజమణి, ఆయష, రూపవతి, ఉపాధ్యాయులు శశిధర్, పిన్నింటి బాలాజిరావు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి ధర్నాను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న సమస్యల సాధనకై నేడు హైదరాబాద్‌లో చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షులు ఆంగోతు భద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్‌లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులు అలానే పేరుకుపోయాయన్నారు. పదవీవిరమణ చెందిన వారికి ఎలాంటి బెన్ఫిట్స్ అందడం లేదన్నారు. పెండింగ్ బిల్లుల మంజూరు, డీఏ మంజూరికై చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా నేటి ధర్నాకు ఉపాధ్యాయ ఉద్యోగులు తరళిరావాలన్నారు.  యాకయ్య, కట్టస్వామి, రవి, రాజు, మంజులరాణి తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

ఖానాపురం, ఆగస్టు 22, ప్రభాతవార్త



ఖానాపురం మండల కేంద్రంలోని చెందిన బిఆర్ఎస్ గ్రామ యూత్ నాయకుడు తరాల నరేష్ శ్వేత దంపతులు నూతన గృహప్రవేశానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై దంపతులను శాలువతో సత్కరించారు.  మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి  ౖ వెంకట నరసయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, దాసరి రమేష్, మండల యూత్ నాయకులు గంగాపురం రాజు గౌడ్ పార్టీ నాయకులు తరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేయాలి

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త



గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రేకంపెల్లి గ్రామంలో పలువురు పెద్ది సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నారన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల అత్యధిక స్థానాలు గెలుచుకోవాలన్నారు. నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీలో చేరిన వారిలో సొసైటి డైరెక్టర్ ఇజ్జగిరి రాజయ్య, ఇజ్జగిరి కుమారస్వామి, ఇజ్జగిరి రంజిత్, గాదెం సాంబయ్య, పొన్నం రాజు, పొన్నం రాంబాబు, కానుగుల కుమారస్వామి, కానుగుల బాబుతో పాటు మరికొంత మంది చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి నాయకులు మేరుగు రాంబాబు, శంకేషి కమలాకర్, బూర చందుగౌడ్, బొమ్మగాని వెంకన్న, పింగిలి మోహన్‌రెడ్డి, నీరటి మురళి, మాజీ సర్పంచ్ యుగేందర్, మాజీ ఎంపిటిసి రంపీస సోని రతన్, నర్సింహస్వామి, బోనాల లింగన్న, బొమ్మరబోయిన రాజ్‌కుమార్, శానబోయిన నర్సింహస్వామి, కానుగుల రాంబాబు, శ్రీనివాస్, కొలువూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# మునిగిన పంటలకు నష్ట పరిహారం అందించాలి

**-బిజెపి ఎస్సీసెల్ మండల అధ్యక్షులు శేఖర్**

**-మునిగిన పత్తి పంటల సందర్శన**

కాళేశ్వరం, ఆగష్టు 22, ప్రభాతవార్త

మునిగిన పత్తి పంటలను మహాదేవపూర్ మండలం బీజేపీ ఎస్సి సెల్ అధ్యక్షులు బుడే శేఖర్జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో శుక్రవారం అన్నారం, చంద్రుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల లోతట్టు ప్రాంతమైన పత్తి చేనులు అన్నారం బ్యారేజ్ బ్యాక్ వాటర్ వలన ముంపునకు గురైన సుమారు 300 ఎకరాలకు పైన వరకు నష్టం జరిగిందన్నారు. నష్టం జరిగిన సుమారు 300 ఎకరాలకు నష్టపరిహారం చెల్లిస్తూ, ఇలాంటి నష్టం మళ్లీ జరగకుండా శాశ్వత పరిష్కారం చూపే విధంగా బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతంలో కరకట్ట నిర్మించాలని, ఈ ప్రాంత ప్రజల తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత నష్టపరిహారం ఎకరానికి 50 వేల చొప్పున చెల్లించాలని కోరుతున్నామని తెలిపారు. అయితే ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న



మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ప్రస్తుతం మంత్రిగా ప్రభుత్వంలో కూడా ఉన్నారని, గత ఐదు సంవత్సరాల క్రితం ప్రతిపక్షంలో ఉండి మీకు న్యాయం చేయలేను అని చెప్పారు కానీ ఇప్పుడు పాలక పక్షంలో ఒక మంత్రిగా ఉన్నారని గుర్తు చేశారు. కావున ఇట్టి సమయంలో ఈ ప్రాంతానికి న్యాయం చేయలేకపోతే ఇంక మీరు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. అలాగే ఇప్పుడు ప్రస్తుత చెన్నూర్ ఎమ్మెల్యేగా, మంత్రి గా ఉన్న వివేక్ వెంకటస్వామి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే ప్రాంత ప్రజల గురించి పోరాటాలు చేశారన్నారు. పాలకవర్గంలోకి వచ్చిన తర్వాత ఇక్కడి ప్రజలను మర్చిపోయినట్టుగా మాకు అనిపిస్తుందన్నారు. ఎందుకంటే ఇంత వందల ఎకరాల్లో నష్టం జరిగితే ఒక్క అధికార పార్టీ ప్రజాప్రతినిధి గాని, ఏ ఒక్క అధికారి గానీ రైతుల వద్దకు వచ్చి వారిని పరామర్శించి ప్రభుత్వం తరుపున మేమున్నాము అని ఎలాంటి భరోసా కల్పించకపోవడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఈ ప్రాంత ప్రజలకు జరిగిన నష్టానికి తక్షణమే సహాయం అందించాలని, ఈ ప్రాంత ప్రజల తరఫున బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రశ్నిస్తున్నామన్నారు. లేనిపక్షంలో భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్, కార్యదర్శి గోర శ్రీకాంత్, అన్నారం గ్రామశాఖ అధ్యక్షులు ముల్కల నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు గోక లక్ష్మణ్, బండం ఆదిరెడ్డి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పనుల జాతర కార్యక్రమాలు ప్రారంభం

కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



కాటారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పనుల జాతర కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని కాటారం ఎంపీడీఓ అడ్డూరి బాబు శుక్రవారం తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా డ్రైన్ ఎఉండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ ఫిట్స్ నిర్మాణ పనులు, ఇంటింటికి గుంతల నిర్మాణం, పశువుల షెడ్ మేకల/గొర్ల షెడ్డు, కోళ్ల షెడ్డు, అజోలా, వర్మి కంపోస్ట్ పిట్, స్కూల్ టాయిలెట్స్, చెక్‌డాం పనులు, పండ్ల తోటల పెంపకం మొదలైన పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగిన కార్యక్రమంలో కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల–సమ్మయ్య ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడిఓ అడ్డూరి బాబు, కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

**-ములుగుపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంభశివరావు**

మహాముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



ములుగుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సాంబశివరావు మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులుగా కైరిక సాంబశివరావు విధుల్లో చేరారు. ఈ మేరకు హజరు పట్టికలో సంతకం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో సమావేశం నిర్వహించి ములుగుపల్లి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు నూతన ప్రధానోపాధ్యాయులు సాంభశివ రావును పూల బొకేలు శాలువాతో సన్మానం చేశారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యాయులు అనిల్ నాయక్, కామిడి సతీష్ రెడ్డి, సుంకు చంద్రకళ, పెనుకుల యాదగిరి, గొంతి సుధాకర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొంకల గీతా రెడ్డి, నాగరాజు, సంపంగి సదయ్య, పాల్గొన్నారు.

## గంగారంలో పనుల జాతర ప్రారంభం

కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం గ్రామ పంచాయతీ పరిధిలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఆయా అభివృద్ధి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్, క్షేత్ర సహాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల ఆర్థిక చేయూత

మహాముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం నర్సింగాపూర్ గ్రామం లోని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన హట్కార్ తీత్రి బాయి, పర్ష దుర్గమ్మ, పెరుమాండ్ల సమ్మయ్యల కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి, ఆర్థిక సహాయం అందచేశారు. ఈసందర్భంగా మృతుల ఆత్మశాంతి చూకూరాలని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శలో బిఆర్ఎస్ మహాముత్తారం మండలం యువనాయకులు లక్కిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డి, మాజీ ఎంపిపి మెండ వెంకటస్వామి, పార్టీ కన్వీనర్ మార్క రామ్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్ రెడ్డి, మండల ఆదికార ప్రతినిధి బోడ బాలాజి, మండల యువ నాయకులు పంగ సంపత్, నర్సింగాపూర్ యూత్ అధ్యక్షులు ఉమ్మల్ల రత్నాకర్, మాజీ హనుమాన్ దేవాలయ చెర్మన్ గంట దేవేందర్ రెడ్డి, తైనేని సారయ్య, ఫిరోజ్, రాగం బాపు, గోపిరెడ్డి బాపు, జక్కుల చంద్రు, మంచినీళ్ల సన్ని పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకునికి ఆర్థిక సహాయం

మహాముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలం మాదారం గ్రామానికి చెందిన ఆదివాసి హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు బచ్చల ఎర్రయ్య ఆర్థిక స్థోమత లేక తనకు వచ్చిన వ్యాధితో మంచం పట్టి ఉన్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల కాటారం (బాలురు) భూపాలపల్లి జిల్లా బోధనేతర(నాన్ టీచింగ్) ఉద్యోగులు, నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగి బచ్చల సారక్క(స్వరూప) భర్త బచ్చల ఎర్రయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5000ల ఆర్థిక సహాయం అందజేశారు. అందజేసిన వారిలో టీజీ ట్రైట యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు జక్కు వీరన్న, గిరిజన గురుకులం నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బీసుల శ్రీనివాస్, అల్లం మల్లయ్య, బాపూజీ, పెండ్యాల సత్యనారాయణ, పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**-ప్రారంభమైన పనుల జాతర కార్యక్రమం**

మహాముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలోని 24 గ్రామపంచాయతీలలో పనుల జాతర 2025 కింద సోక్ పిట్స్ కమ్యూనిటీ సోక్ పిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్(సామూహిక మరుగుదొడ్లు), పశువుల పాక పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మండల ప్రత్యేక అధికారి ఎం.వెంకటేశ్వర్లు మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో కమ్యూనిటీ సోక్ పిట్, సామూహిక మరుగుదొడ్లు, మహిళా సంఘం భవనం పక్కన మగ్గ పోయించి పనులు ప్రారంభం చేయించారు. మండల ప్రత్యేక అధికారి మాట్లాడుతూ..గ్రామీణ రహదారుల కింద (సిఆర్ఆర్ గ్రాంట్) 24 రోడ్లు, గ్రామపంచాయతీ భవనములు మూడు, అంగన్వాడి భవనములు మూడు, సిసి రోడ్లు 3 , మేకలషెడ్లు తొమ్మిది, వానపాముల తయారీ ఒకటి, పండ్ల తోటల పెంపకం కింద 20, కమ్యూనిటీ సోక్ పిట్లు 18, మ్యాజిక్ సోక్ ఫిట్స్ 78 పనులు ఉన్నాయని, వీటన్నిటిని కూడా పనుల జాతర సందర్భంగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయతీరాజ్ శాఖ డీఈ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి యం.శ్రీనివాసరావు, అదనపు కార్యక్రమ అధికారి ఎం.కుమారస్వామి, ఏపిఎం మాధవి, పంచాయతి సెక్రటరీ శ్రీకాంత్, క్షేత్ర సహాయకులు పద్మ, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

కాళేశ్వరం, ఆగష్టు 22, ప్రభాతవార్త



మహాదేవపూర్ మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కాగా అన్నారం మాజీ సర్పంచ్ వేమూనూరు రమాదేవి–చంద్రశేఖర్, అన్నారం మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య శుక్రవారం పరామర్శించారు. వారు మాట్లాడుతూ..ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్‌ల చూచన మేరకు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఐటీ మినిస్టర్ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పరామర్శించడం జరిగింది అని అన్నారు. కార్యక్రమంలో ఆకుదారి మల్లేష్, మాదరి రమేష్, వెన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి, సోదారి సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామి పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

చెన్నారావుపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జాతీయ ఉపాధిహామి పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత గత కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. జాతీయ ఉపాధిహామి పథకం ద్వారా మంజూరి అయిన అభివృద్ధి పనులను మండలంలోని అమీనాబాద్, పాపయ్యపేట గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు పత్రాలు అందించి ప్రారంభించారు. అమీనాబాద్‌లో 15లక్షలు, పాపయ్యపేటలో 25లక్షల నిధులతో పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎంతో మంది



పేద ప్రజలకు, రైతులకు, కూలీలకు, ఉపాధి లభించిందన్నారు. ఒక పక్క పని కల్పిస్తూ మరోపక్క ఆదాయం పెంచే అవకాశం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమాన్ని కోరుతుందన్నారు. అంతేగాక రైతులకు ఉపాధిహామి పథకంలో ఉద్యానవన పంటల సాగు సబ్సిడీ ఉన్నందున రైతులు వినియోగించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ కల్పన, మండల ప్రత్యేకాధికారి డా. బాలకృష్ణ, ఎంపిడివో శ్రీవాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, రామానంద్, మండల అధ్యక్షుడు సిద్దెన రమేష్, గ్రామ ప్రత్యేకాధికారు. సుజన్‌కుమార్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు రాజు, నిట్టు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాధులను నిరక్ష్యం చేస్తే ప్రాణాపాయం

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

ప్రస్తుతం వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులను ప్రజలు నిరక్ష్యం చేస్తే ప్రాణాపాయం సంభవిస్తుందని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అఖిల్ అన్నారు. పి హెచ్ సి పరిధిలోని నక్కలగుట్ట తండ గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి తండావాసులను పరీక్షించారు. అలాగే వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపించేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత అంటువ్యాధులకు కారణమవుతాయి అన్నారు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏ మాత్రం ఆరోగ్యం బాగా లేకున్నా వెంటనే ఆసుపత్రికి వచ్చి వైద్య సేవలు పొందాలున్నారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తోట పద్మ అంగన్వాడి టీచర్ భారతి ఆశా కార్యకర్తలు అరుణ కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

నల్లబెల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త



బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతూ సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజాకు వినతిపత్రం అందజేసినట్లు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదులో జరుగుతున్న సిపిఐ పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజాను కలిసిన కుమారస్వామి పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందే విధంగా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అసెంబ్లీలో చేసిన 42 శాతం స్థానిక సంస్థల్లో విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే 9 షెడ్యూల్లో చర్చి ఆమోదించడానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చే విధంగా అన్ని వర్గాల బీసీలు ఏకం కావాలని ఆయన కోరారు. దేశభక్తిగా కుల జన గణన చేపట్టడానికి కేంద్రం వివిధ రాష్ట్రాలే కులగనగా చేపట్టే విధంగా ఆదేశాలు ఇచ్చిన ఎడల అనంతకాలంలోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాల చేత ఆయా రాష్ట్రాలలో కుల జనగణన పూర్తవుతుందని ఆయన తెలిపారు. ఈ సమస్యపై డి రాజాకు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించిన ఆయన స్పందిస్తూ సెప్టెంబర్ లో చండీగఢ్లో జరగబోయే ఆల్ ఇండియా మహాసభలో చర్చించి తగిన కార్యాచరణ తప్పకుండా రూపొందిస్తామని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచుతామని తెలియజేయడం జరిగిందన్నారు. సిపిఐ పార్టీ జిల్లా క జిల్లా కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి రమేష్ తదితరులున్నారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసిన 14వ వార్డు మాజీ కౌన్సిలర్

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన రేషన్ కార్డులను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు 14వ వార్డు మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, వార్డు అధ్యక్షుడు బాబా, తక్కళ్లపెల్లి ఉమాదేవిలు శుక్రవారం మొత్తం 87 మందికి కొత్త రేషన్ కార్డులను అందించారు. వార్డ్ ఆఫీసర్ లావణ్య, ఒకటో వార్డ్ ఇంచార్జి లక్కర్స్ రమేష్, ముద్రకోలా సుధా, మధ్య బోయిన రమ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణిలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



రేషన్ కార్డుల పంపిణిలో రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం బిజెపి రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ అన్నారు. బుధవారం నర్సంపేట రూరల్ మండలంలోని అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి తిరిగి రేషన్ కార్డులు పంచడంపై అదే విదంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇండ్లు గ్రామాల్లో కడుతున్నారు అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లను మంజూరు చేస్తున్నారని, గ్రామాలలో అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మేమే ఇండ్లు ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు మీద వీరు దరఖాస్తు చేసి ఇందిరమ్మ ఇండ్లు అని పేరు పెడుతున్నారు. వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని తీవ్రంగా ఖండించి దానిపై నర్సంపేట ఎమ్మార్వో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ అధికారులు పంచడంలో నిరక్ష్యం వహిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అప్పజెప్పడం పై తీవ్రంగా మండిపడుతూ నర్సంపేట ఎమ్మార్వోని కలిసి భారతీయ జనతా పార్టీ రూరల్ మండల కమిటీ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జిల్లా పార్టీ నాయకులు గాదుగోని అనిల్,మండల పార్టీ జనరల్ సెక్రెటరీ బట్టు మదన్, ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్ పురాని రమేష్ గారు గోలి యుగంధర్ .హర్షవర్ధన్, పుట్టరోహిత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త



రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని నర్సంపేట ఏడీఏ దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తొగర్రాయి గ్రామంలో శుక్రవారం రైతుల పంటలు పసుపు, బంతి పంటలను పరిశీలించారు. అధిక వర్షాలతో పంటల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. అధిక వర్షాల వల్ల నేలలో బాస్వరం లోపం ఏర్పడి మొక్కలనే ఉదా రంగులోకి మారే అవకాశం ఉంటుందన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే 191919 డీఏపీ మందును లీటర్ నీటిలో కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు. రైతులకు పంటలపై అవగాహన కల్పించారు. ఏవో మాధవి, ఏఈవో విజయ్‌కుమార్, రైతులు పల్ల వెంకటరెడ్డి, చెన్నూరి అచ్చిరెడ్డి, యార ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేలమట్టమైన ఇల్లు పరిశీలించిన అధికారులు

నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త



గత పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని రుద్రగూడెం గ్రామానికి చెందిన ఎలగందుల లక్ష్మి అనే వృద్దురాలి ఇల్లు పైకప్పు కూలడంతో పాటు గోడలు కూలి నేలమట్టం కావడంతో విషయం తెలుసుకున్న తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఆర్ఐ కార్తిక్‌ను పరిశీలించేందుకు ఆదేశించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఆర్ఐ కార్తిక్ పూర్తిగా దెబ్బతిన్న ఇంటిని పరిశీలించడంతో పాటు బాధితురాలును వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయానికి ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

## బాధితులకు ఆపద్బంధు ముఖ్యమంత్రి సహాయ నిధి

నల్లబెల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు ఆపద్బంధు ముఖ్యమంత్రి సహాయనిధి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో అనారోగ్య బాధితులు చికిత్స చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించారు. ఈ చెక్కులను మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బాధితులకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల కు తిరుపతి రెడ్డి అందజేశారు.. ప్రతి పేదవాడికి అనారోగ్య పరిస్థితుల లో కార్పొరేట్ వాయిద్యాన్ని అందించడం తోపాటు వారికి ముఖ్యమంత్రి సహాయనిధి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం బాధితులకు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు సహాయనిధి చెక్కులను అందజేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బైనాల అశోక్, ఇస్తారు శేఖర్ గౌడ్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్దూరు తిరుపతిరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు. ఎస్టీ సెల్ అధ్యక్షులు బాబు సింగ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాదుల సంపత్ రెడ్డి, నాయకులు వెంగళదాసి రమేష్, వంగర వెంకన్న, బైరి వెంకట్, బోయిని రాజు, చిట్యాల ఉపేందర్రెడ్డి, పోగుల కుమారస్వామి, రాణి, చింటూ, రామ్ లాల్, రవీందర్రావు, కర్ణాకర్, నరేష్, సురేష్, రంగయ్య, రమణాచారి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్క

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి...

ఘనంగా " పనుల జాతర ప్రారంభం " ...

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త** అభివృద్ధికి మారుపేరు మంత్రి సీతక్క అని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు .సీతక్క సారథ్యంలో ములుగు జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అకినేపల్లి మల్లారం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో " పనుల జాతర 2025 " కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు .ఈ సందర్భంగా సాంబశివరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. మంత్రి సీతక్క ముందు చూపుతో ములుగు జిల్లాలో ప్రతి గ్రామా నికి అభివృద్ధి పనులను ప్రతిపాదించి మంజూరు చేస్తున్నారని తెలిపారు .సీతక్క చొరవతో పల్లెల్లో అభివృద్ధి వెలుగులు కనిపిస్తున్నాయని తెలిపారు. గ్రామాలలోని సన్న చిన్న కారు రైతులు మేకలు గొర్రెల పెంపకం



చేసేవారు జాతీయ ఉపాధి హామీ పథకం కింద షెడ్లు నిర్మించుకోవాలని సూచిం చారు. వ్యవసాయ పొలాల్లో నూతన రహదారుల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఆమని ,సిబ్బంది చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ,మలబంటి ఆనందం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధూళిపాల బాలకృష్ణ, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కటుకూరు శేషయ్య ,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షేక్ మోయునుద్దీన్, కాంగ్రెస్ నాయకులు చెట్టుపల్లి రాజు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# ములుగు జిల్లా సుందరీకరణ పై మంత్రి సీతక్క

ఫోకస్ రూ. 7 కోట్ల 14 లక్షలతో పనులు

2 వ దశలో గట్టమ్మ, బండారుపల్లి జంక్షన్, తాడువాయి లో పనులు

జంగాలపల్లి వై జంక్షన్ లో పర్యాటకులను ఆకర్షిస్తున్న కూడలి సుందరికరణ పనులు



**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లా టూరిజం శాఖకు ఆయువుపట్టుగా మారిందనడానికి ఈ జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలే అందుకు నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) ములుగు జిల్లా సుందరీకరణ పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఆమె ప్రత్యేక శ్రద్ధతో ములుగు జిల్లాలో చేపట్టే సుందరీ కరణ పనులకు గాను రూ. 7 కోట్ల 14 లక్షలు నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయించారు. ఈ నిధులను వెచ్చించి ములుగు గట్టమ్మ వద్ద, జంగాలపల్లి వై జంక్షన్, పసర నుండి మేడారం వెళ్లే కూడలి వద్ద, తాడువాయి వద్ద, జంగాలపల్లి వై జంక్షన్ వద్ద సుందరీ కరణ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టారు. మొదటి దశలో జంగాలపల్లి వై జంక్షన్ వద్ద సుందరీ కరణ పనులు చేపట్టి పూర్తి చేశారు. ఈ వై జంక్షన్ లో దమరుకము, మండపము, ఏనుగులు ఏర్పాటు చేయడంతో ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిత్యం ములుగు జిల్లా పర్యాటక ప్రాంతానికి వచ్చే పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. మొదటి దశలో వై జంక్షన్ తో పాటు గట్టమ్మ దేవాలయం వద్ద ములుగు ఎంట్రీ ఆర్చి నిర్మాణము, మల్లూరు, మేడారం, బొగత, వివిధ రకాల అడవి జంతువులను విగ్రహాలను ఏర్పాటు చేయనున్నారు. ఘట్టమ్మతోపాటు, ములుగు పట్టణంలో బండారుపల్లి జంక్షన్ వద్ద ఐ లవ్ ములుగు, పసర నుండి మేడారం వెళ్లే ఆర్చి వద్ద సమ్మక్క కత్తి పట్టుకున్న విగ్రహము, తాడ్వాయి వద్ద భక్తులకు స్వాగతం పలికే నిర్మాణలు చేపట్టనున్నారు. అలాగే ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్, అంబేద్కర్ స్టాచ్ వద్ద ప్రత్యేక ఆకర్షణ తో కూడిన పలు నిర్మాణాలు చేపట్టనున్నారు. పనుల పర్యవేక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించిన ఈఈ ములుగు జిల్లా సుందరీకరణ పనులలో మొదటి దశలో జంగాలపల్లి వై జంక్షన్ వద్ద చేపట్టిన పనులను మంత్రి సీతక్క ఆదేశంతో, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచనలతో ములుగు పంచాయతీరాజ్ శాఖ ఈఈ వరికుప్పల అజయ్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి పర్యవేక్షణ చేసి పనులు పూర్తి చేశారు. రెండవ దశ మూడవ దశలలో మిగతా బ్యాలెన్స్ పనులను చేపట్టి పూర్తి చేయనున్నారు.

# ఫోక్ లెజెండ్ " అవార్డు నందుకున్న పోరిక శ్యామల నాయక్.

ములుగు జిల్లాకే గర్వకారణం అంటున్న గోల్కొండ బుచ్చన్న

ఓవైపు ఉపాధ్యాయునిగా మరోవైపు కళాకారునిగా సేవలు

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త ;** హనుమకొండ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో జరిగిన భాషా సాంస్కృతిక శాఖ, అంజలి మీడియా గ్రూప్ కలిసి అట్టహాసంగా నిర్వహించిన కళా ప్రాంగణంలో ఓరుగల్లు జానపద జాతర -2025 కి గానుఓరుగల్లు జానపద శిఖరాలు అయినా వరంగల్ శంకర్ , సారంగపాణిల కళా వారసత్వాన్ని కొనసాగింపులో భాగంగా పోరిక సామ్యల్ నాయక్ కు ములుగు " ఫోక్ లెజెండ్ " అవార్డును ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోరిక శ్యామల నాయక్ జూనియర్ ఘంటసాలగా, మరో నందమూరి తారక రామారావు లా అందరి మన్ననలు పొందారని వీరు నిర్వహించిన కళాయాత్ర ములుగు జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చి పెట్టాయని, ఒక గిరిజన కుటుంబంలో నుండి వచ్చిన ఆణిముత్యం అన్నారు. శ్యామల నాయక్ ఉపాధ్యాయునిగా మారుమూల గిరిజన గ్రామాలలో ఎంతో మంది పేద పిల్లలను విద్యతో పాటు సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడు విధంగా తీర్చిదిద్దారని మేము సైతం చేయలేని కళాయాత్రను ప్రజల ముందుకు తీసుకెళ్లి మన్ననలు పొందారన్నారు. ఉపాధ్యాయునిగా, కళాకారునిగా పేరున్న శ్యామల నాయక్



నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లి రాజకీయాలలో రాణించినట్లయితే నిరంతరం ప్రజాసేవకే అంకితమవుతారని, రాజకీయాల్లో రాణించాలనీ వారు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ మునుముందు రాజకీయ నాయకుడిగా చూడాలని వారి అభిప్రాయానికి ఆయన సుముఖత వ్యక్తం చేస్తూ ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అందరి దీవెనలు ఉంటే రాజకీయాలలో తప్పక రాణిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అందరి టీవీ అధినేత కామిశెట్టి రాజు పటేల్, గోల్కొండ బుచ్చన్న, తాళ్ల సునీల్, జూపాక శివ లు వరంగల్ శ్రీనివాస్ ,డాక్టర్ పసునూరి రవీందర్ ,గిద్దె రామ్ నరసయ్య ,వల్లంపట్ల నాగేశ్వరరావు , సీతాల ఘవేందర్, డాక్టర్ వెన్నెల శ్రీనాథ్ ,ధారా దేవేందర్ , రాగుల శంకర్ ,అజ్మీర వెంకట్ రామ్ నాయక్, రేలా విజయ్, కొడిమెల కిరణ్, మోతె రమేష్ , రఘు, రాణి లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ మోడల్ కాలేజీ లో స్పాట్ అడ్మిషన్లు.

చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.కుమార్

**గోవిందరావుపేట ప్రభాతవార్త** చల్వాయి తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీ గోవిందరావుపేట లో ఇంటర్మీడియట్ లో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో సి.ఈ.సి., ఎం.ఈ.సి. గ్రూపులలో ప్రతి గ్రూపులో 20 పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి.చల్వాయి మోడల్ స్కూల్లో సిఇసి, ఎంఈసి, గ్రూపులలో చదువుతున్న విద్యార్థులకు ఇంటర్మీడియట్ సిలబస్ తో పాటు పి. జి.డి.సి. ఏ.స్థాయిలో కంప్యూటర్ ల్యాబ్ ఉపయోగించి ప్రత్యేక తరగతులు తీసుకోవడం జరుగుతుంది. ఎల్.ఎల్.బి. లాంటి పరీక్షలకు ఎంట్రన్స్ కోచింగ్ కూడా ఇక్కడ ఇవ్వబడుతుంది. ఈ అవకాశాన్ని 31 తారీకు లోపు తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఉపయోగించుకొని కళాశాలలో అడ్మిషన్ పొందగలరు అని, అడ్మిషన్ వివరాల కోసము 8096 35 011 5, 9963223402 చరవాణి సంప్రదించవలసిందిగా కళాశాల ప్రిన్సిపల్ జి.కుమార్ తెలిపారు.



# ములుగు వార్త

## నేడు ములుగులో 10 నుండి 5 గంటల వరకు విద్యుత్ మరమ్మతులు

వినియోగదారులు సహకరించాలి ఆపరేషన్ ఏఈ ములుగు బి. రవి

**ములుగు, ఆగస్టు 22, ప్రభాతవార్త :** 23వ తేదీ శనివారం రోజున ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ములుగులోని 11 కె.వి విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఏఈ ఆపరేషన్ ములుగు బి. రవి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి ఫీడర్ 1 పరిధిలోని మంజునాథపురం టైర్ల కొట్టు సాధన స్కూలు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్సై కొప్పుల తిరుపతి

ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త



వెంకటాపురం(నూగూరు) మండలంలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై కొప్పుల తిరుపతి అన్నారు. వెంకటాపురం(నూగూరు) పోలీస్ స్టేషన్లో వినాయక చవితి నిర్వహకులతో ఎస్సై కొప్పుల తిరుపతి సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు.అందరు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని తెలియచేసారు.గణేష్ ఉత్సవాల్లో డిజేలకు అనుమతులు లేవని ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు.ఈ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూసించారు.

## మొడెం వంశీ కి ఆర్ధిక సహాయం అందించిన ఆదివాసీ మహిళా శక్తి నాయకురాళ్లు..



**ప్రభాత వార్త వాజేడు** అంతర్జాతీయ స్థాయిలో పలుమార్లు గోల్డ్ మెడల్స్ సాధించి దేశానికీ, రాష్ట్రానికి పేరు తెచ్చిన ఏజెన్సీ ఆదివాసీ బిడ్డ మోడెం వంశీ కి తెలంగాణ రాష్ట్రం లో ప్రభుత్వ ఆదరణ కరువైందని ఆదివాసీ మహిళా శక్తి నాయకురాలు పేర్కొన్నారు. శుక్రవారం వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన మొడెం వంశీ ఇంటికి వెళ్లి ఆదివాసీ మహిళా శక్తి సంఘం నుండి పది వేల రూపాయలు వంశీ కుటుంబ సభ్యులు అయిన మొడెం నాగరాజు కు అందజేశారు. మొడెం వంశీ ఒక నిరుపేద ఆదివాసీ కుటుంబానికి చెందిన వాడని అన్నారు. వంశీ భారత దేశానికీ అంతర్జాతీయ స్థాయిలో ఘన కీర్తి తెచ్చిన పెట్టినప్పటికి కేవలం ఆదివాసీ బిడ్డ అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత చూపిస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా కేటాయించే లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ లో డెబ్భై శాతం ఆదివాసీ సంపద నుండే వస్తోందని తెలిపారు. ఈనెల ఇరవై నాలుగున కోస్తోరిక దేశం వెళ్లి ఇండియా నుండి ఆడనున్న వంశీ కనీస ఖర్చులు లేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని అన్నారు. గిరిజనుల సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాల్సిన ఐటీడీఏ నిద్రా వస్త దశలో ఉందని విమర్శించారు. స్వతంత్రం వచ్చిన 79 ఏళ్ల తర్వాత మారుమూల ఏజెన్సీ బిడ్డ అతర్జాతీయ స్థాయిలో పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో అవకాశం దక్కడం అసాధారణ విషయం కాదన్నారు. అయినా ఒక ఆదివాసీ బిడ్డను ఆర్థికంగా ఆదుకోక పోవడం దురదృష్ట కరం అని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వంశీకి అవసరం ఉన్న ఆరు లక్షల రూపాయలు తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘనంగా ప్రారంభమైన పనుల జాతర

**ఉపాధి హామీ పథకం ప్రజల సద్వినియోగం చేసుకోవాలి**

**అభివృద్ధి చేసేందుకే పనుల జాతర కార్యక్రమం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 22:** వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు.శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో పనుల జాతర ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఘనంగా ప్రారంబించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి (లీబివిలినిబిళీ) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన



కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు.గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రుల, చిత్రపటాలకు పాలభిషేకం.

**మేడారం జాతర కు 150 కోట్ల నిధులు మంజూరు.**

**ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ**



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ఆసియా ఖండంలోనే, అతిపెద్ద గిరిజన జాతర అయినా మేడారం సమ్మక్క సారలమ్మ జాతరని, జనవరి మాసంలో జరిగే మేడారం జాతరకు ముందస్తుగా, శాశ్వత పనులు చేయడానికి, 150 కోట్ల నిధులు మంజూరు చేసిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు కొండ సురేఖ, సీతక్క లకి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి, చిత్రపటాలకు పాలభిషేకం చేశారు.మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణ పరిధిలో, శుక్రవారం గోవిందరావుపేట మండల నాయకులతో కలిసి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ సందర్భముగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ, మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల జాతరకు మొక్కులు చెల్లించడానికి దేశం నలుమూలల నుండి భారీగా భక్తులు విచేస్తారని, మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అని, అందుకే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే మేడారం జాతరలో ఇబ్బందులు లేకుండా మరమ్మత్తు పనుల కోసం 150 కోట్ల నిధులు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మేడారం జాతరను సందర్శించే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసి జనవరిలో జరిగే మేడారం జాతరను విజయవంతం చేస్తాం అని అన్నారు. అలాగే గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో మేడారం జాతరకు నిధుల కొరత ఉండేదని ప్రజా ప్రభుత్వంలో అడవి తల్లుల కోసం అన్ని ఏర్పాట్లు చేయడానికి ముందస్తుగా నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు స్వయం ఉపాది కోసం ప్రభుత్వ పథకాలు

**మార్కెట్ కమిటి చైర్ పర్సన్ రేగ కళ్యాణి,**



**మేడారం ప్రభాభవార్త ఆగస్టు 22)**పేదలకు స్వయం ఉపాది కల్పించడం కోసమే ప్రభుత్వం చేస్తుంది,మార్కెట్ కమిటిచైర్ పర్సన్ రేగకళ్యాణి అన్నారు. ఉపాది హమిపథకం ద్వార పేదప్రజలకు ఎంతొలబ్దిచెందే పనులను మంజూరి చేసిందన్నారు. ఈపథకం ద్వార ఎన్నోవిదాలుగా, ఎన్నోరకాల పనులను ప్రభుత్వం అమలుచేస్తుందని తెలిపారు. ఎర్రగడ్డ గ్రామం సమీపంలో పాడిగేదెల సెడ్డును ఎంపిడి ఓ వసుణావాణి అద్యక్షతన భూమి పూజ చేశారు, ,మార్కెట్ చైర్ పర్సన్ మాట్లాడుతు ఒకొక్క సెడ్ నిర్మాణా నికి రూ లక్ష మంజూరిచేసిందన్నారు. మండల వ్యాప్తంగా తోమ్మిది సెడ్లు మంజూరైనట్లు ఉపాది హమి టి ఏ తెలిపినట్లు సూచించారు. ఏజెన్సీ గ్రామాలలో ఉపాదిపథకం లొ భాగంగా పేదకూలీలకు పనులు కల్పిస్తుందన్నారు. కొబ్బరికాయలు కొట్టి భూమిపూజలు చేశారు. స్పెషల్ ఆఫీసర్ దేవరాజు మాట్లాడుతు అన్నిగ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాలు దోహద పడేవిధంగా ఈపనులు ఉన్నాయన్నారు. ఎన్నోరకాల పథకాలు, పనులు పేదలకు దోహదపడతాయని సూచించారు. ప్రజలు లబ్దిపొంది ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. జిల్లాలోని ఈమండలం లొ ప్రతి ఇంటిల్లి పాది ఉపాది పథకం పనులు 100 రోజులపాటు చేసి జిల్లాస్తాయిలో రికార్డు పొందారని అభినందించారు.అన్నివర్గాల ప్రజలు ఈపనులు చేసి ప్రతి ఇంట్లోని సబ్యులు పనులకు వెల్లితె ఆరోగ్యంగా ఉంటారు .పైసలు వస్తె ఇంట్లోని సమస్యలు పరిస్కరించుకోవచ్చన్నారు.గ్రావంచాయితీ సిబ్బందిని శాలువలతొ సన్మానించారు .ఈకార్యక్రమంలొ కాంగ్రేసు మండలపార్టి అద్యక్షులు బొల్లు దేవెందర్, పాక సాంబయ్య, మాజి సర్పంచు ఇర్పసునీల్ దొర, వార్డునెంబర్ రమేష్ ,ఈజీ ఎస్ టి ఏ రాజ్ కుమార్,కార్యదర్సి రేగరాజశేఖర్, ఫీల్డు అస్టెంట్ రఘుపతి తదితరులు.పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 22:** గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు. శుక్రవారం ఉదయం ఏ ఎస్పీ కార్యాలయంలో వినాయక నవరాత్రులను పురస్కరించుకొని గణపతి నవరాత్రుల మండపాల నిర్వా హకులు మరియు వివిధ కమిటీల వారిచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఏ ఎస్పీ మాట్లాడుతూ సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రులు నిర్వహించుకోవాలని సూచించారు.. వినాయక విగ్రహాలు ప్రతిష్టించే ప్రతి ఒకరు ఆన్లైన్ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలనీ, ప్రతి మండపంలో సీసీటీవీ కెమెరాను ఏర్పాటు చేసుకోవాలని,మండపాల దగ్గర విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీనుకోవాలని,మరియు ప్రతిరోజు రాత్రి ఇద్దరు మండపాల దగ్గర విధిగా హాజరై ఉండాలని సూచించారు గణేష్ ఉత్సవాల్లో డీజే లకు అనుమతులు లేవని తెలియజేశారు .ఇట్టి కార్యక్రమంలో ఏటూరునాగారం సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్, నరేష్, రచిత్ర లు మరియు గణేష్ మండపాల నిర్వాహకులు, అన్ని మతాల పెద్దలు పాల్గొన్నారు.



ఏటూర్‌నాగారం వార్త

## శాంతియుతంగా గణేష్ నవరాత్రులు

**పీస్ కమిటీ సమావేశంలో ఎస్సై జక్కుల సతీష్..**



**..ప్రభాతవార్త వాజేడు** రానున్న గణేష్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించడానికి అన్ని మతాలవారు సహకరించాలని వాజేడు ఎస్సై జక్కుల సతీష్ కోరారు. శుక్రవారం వాజేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని మతాల వారితో ప్లీజ్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఆయన గణేష్ నవరాత్రులను ప్రశాంత వాతావరణం లో శాంతియుతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచిస్తూ అన్ని మతాల వారు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతస్తులు, ,క్రిస్టియన్ మతస్తులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాలపై ప్రతికార చర్య

**నూతన చట్టాలతో కక్ష సాధింపు దిశగా మోడీ ప్రభుత్వం...**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్**



**ప్రభాతవార్త వాజేడు..** ప్రతిపక్షాలపై ప్రతీకార లక్ష్యంతో నూతన చట్టాలకు మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రతిపక్షాలపై ప్రతికార చర్యగా నూతన చట్టాలను తీసుకురావాలని ప్రయత్నిస్తోందని వాపోయారు. ప్రతిపక్ష పార్టీలను తమ జేబు సంస్థలైన ఈడి, సిబిఐ ల ద్వారా ఇరుకునపెట్టి తప్పుడు కేసులతో జైల్లోకి పంపాలని తద్వారా నూతన చట్టం అమలు చేసి వారిని పదవి నుండి తొలగించాలని ప్రయత్నంలో భాగంగా నూతన చట్టాల పేరుతో కుట్ర చేస్తుందని ఆరోపించారు. దేశంలో ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం కోసం పోరాడుతున్నారని ఈ సమయంలో దేశమంతా ఆయన వెంట ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజా పోరాటాల ద్వారా తిట్టి కొట్టాలని రానున్న ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఓడించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడం ద్వారానే ప్రజాస్వామ్యం బ్రతుకుతుందని దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చింత కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై దాడి



ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 22 : మండలంలోని రామన్నగూడెం గ్రామంలో బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందగ ఏటూరు నాగారం ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,150 నగదు మరియు 52 పేకాలుస్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాటలో దొరికిన ఏడుగురు వ్యక్తులుకందికర్ల రమేష్, తుమ్మల కృష్ణ, ఆకునూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష్ణ మరియు బండారి సమ్మయ్య లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్ కుమార్, ట్రైనీ ఎస్సైలు నరేష్ , రచిత్ర లు, కానిస్టేబుల్ ధృవ, విక్రమ్ లు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

ఆగస్టు 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హనుమకొండ సి ఐ మచ్చ శివ కుమార్ శాంతి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీటింగ్ కి విచ్చేసిన పలు మత పెద్దలు మరియు మండపాల నిర్వాహకులను ఉద్దేశించి సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ మతసామరస్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని అన్నారు. మీటింగ్ కు వచ్చిన పెద్దలతో పలు సూచనలు చేశారు. నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ మరియు సంబంధిత శాఖల నుండి అనుమతులు తీసుకుని మాత్రమే విగ్రహాలు ప్రతిష్టించాలి.పర్యావరణానికి అనుకూలమైన (మట్టి, సహజ వర్ణాలు)



విగ్రహాలనే ఉపయోగించాలి.శోభాయాత్రలు పోలీసులు అనుమతించిన మార్గాలు, సమయాల ప్రకారమే జరగాలి అని అన్నారుమండపాల వద్ద మద్యం, మత్తు పదార్థాలు వినియోగించరాదని మండప నిర్వహకులు ప్రజలు పోలీసులకు సహకరించి మంచి సంతోషకరమైన వాతావరణంలో దిగ్విజయంగా పండుగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పరశురాం, కిషోర్, సతీష్ తదితరులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. .

## హనుమకొండలో అట్టహాసంగా జరిగిన ఓరుగల్లు జానపద జాతర



.ప్రభాతవార్త సుబేదారి:

కీ శే దీకొండ సారంగపాణి ,కూనమల్ల శంకర్ గార్ల స్మారకంగా పలువురికి అవార్డులు అందచేత..... ఉత్సాహంగా పాల్గొని ఉమ్మడి జిల్లా ఐక్యతను చాటిన కళా పెద్దలు, యువ రచయిత గాయకులు. అందరిని అలరించిన చిన్నారుల జానపద నృత్యాలు పాటలు జానపద దినోత్సవం సందర్భంగా కీ శే దీకొండ సారంగపాణి మరియు కూనమల్ల శంకర్ గార్ల స్మారకంగా తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ మరియు అంజలి గ్రూప్ సంయుక్తంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లోని శ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జానపద జాతర కార్యక్రమానికి ప్రజా సామాజిక రచయిత ,గాయకులు శ్రీ వల్లంపట్ల నాగేశ్వరరావు గారు ,తెలంగాణ సాంస్కృతిక మండలి సభ్యులు ,కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్ గారు ప్రముఖ సినీ గేయ రచయిత ,గాయకులు వరంగల్ శ్రీనివాస్ గారు ,అంజలి మీడియా గ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు గారు ,ప్రముఖ రచయిత ,గాయకులు గిద్దె రామ్ నర్సయ్య గారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు రచయిత ,గాయకులు గోల్కొండ బుచ్చన్న ,తాళ్ల సునీల్ ,జూపాక శివ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి మరియు రాష్ట్రం నలుమూలలా నుండి జానపద గాయని ,గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని నాటి శంకర్ ,సారంగపాణి ల పాటలకు వారి అట పాటలతో అందరిని అలరించారు ఓరుగల్లు జానపద దిగ్గజాలుగా ప్రపంచానికి మన జానపదాన్ని పరిచ్చయం చేసిన కీ శే దీకొండ సారంగపాణి మరియు కూనమల్ల శంకర్ గారి పాటలను ,వారి గొప్పదనాన్ని నేటి తరానికి తెలియచేయడానికి ప్రతి చోట మల్లి వారి పాటలను అందరు పాడుతూ ,డాన్స్ లు చేయాలనీ అందుకే వారి పాటలకు పట్టాభిషేకం చేయడంతో పాటు మన ప్రాంతానికి వన్నె తెచ్చిన ఇరువురి పేరుపై జానపద విభాగం మరియు వారి స్మారకంగా జానపద లిజెండ్స్ అవార్డు ను ఏర్పాటు చేస్తున్నట్లు జానపద కళారూపాలైన అన్ని విభాగాలలో కృషి చేస్తున్న వారికీ అవార్డులను అందచేస్తున్నట్లుగ్రూప్ చైర్మన్ కామిశెట్టి రాజు పటేల్ తెలిపారు ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీ మామిడి హరికృష్ణ గారికి మరియు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు ,కళాకారులకు అందరికి ప్రత్యేక ధన్య వాదాలను వారు తెలిపారు

ఈ కార్యక్రమం లో సీనియర్ సంగీత దర్శకులు శీతల రాఘవేందర్ ,డాక్టర్ వెన్నెల శ్రీనాథ్ ,ఆకుల సదానందం , తెల్లం మురళీ మధు , ధారా దేవేందర్ ,తాళ్లపల్లి చంద్రమోళి గౌడ్ ,గూడూరు బాలాజీ ,ఏనుగు నారాయణ ,ఇమ్మానియల్ ,అడ్వకేట్ శ్రీకాంత్ ,సురేందర్ రావు ,ఎర్ర ప్రసూనా ,డాక్టర్ అనిత , నాగజ్యోతి ,రాంప్రసాద్ ,వాసుదేవరెడ్డి ,చక్రపాణి ,మైసమ్ ఎర్రన్న ,కళా శారద ,భుజంగరావు ,కొండా రంగనాథ్ ,ఇనుగుర్తి మధు ,రమేష్ ,షాలిని ,విజయ్ ,ఇంకా పలువురు జానపద గాయనీ గాయకులూ ,వివిధ పాఠశాల ల నుండి చేసిన ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు

## ఆదివాసీ హక్కులను కాపాడుకుందాం.

ఆగస్టు 22, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్

:మధ్యభారతంలో ఆదివాసులపై పాలకులు కొనసాగిస్తున్న మారణకాండను ఆపివేయాలని కోరుతూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన హన్మకొండలోనీ అంబేద్కర్ భవన్ లో జరిగే ఆదివాసి హక్కులు కార్పొరేటీకారణ, కగార్ హత్యాకాండ కాల్పుల విరమణ అంశంపై నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయ ప్రధాన గ్రంధాలయం వద్ద గోడ పత్రికను డిఎస్ఏ, పిడిఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్ లు మాట్లాడుతూ మధ్య భారత దేశంలో ఆదివాసులపై జరుగుతున్న జాతి హననాన్ని ఆపివేయాలని, ఆదివాసీ చట్టాలను అమలుచేయాలనీ, అడవిలో ఉన్న సహజ వనరులను కార్పొరేట్లకు దోచి పెట్టె విధానాలకు వ్యతిరేకంగా పోరులు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని వారన్నారు. దోపిడీని విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా కన్వీనర్ శివ, నాయకులు సునీల్, శేఖర్, నరేష్, పి డి ఎస్ యు నాయకులు వరుణ్, మురళి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి విద్యాసంస్థలను మూసివేయాలి

ఆగస్టు 22, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

డిగ్రీ పాస్ అయినా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా మూడు సంత్సరాలు ఫీజులు కట్టాలని విద్యార్థులను వేదిస్తున్న వాగ్దేవి విద్యాసంస్థలను మూసి వేయాలని ఏభివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. హన్మకొండ నయింనగర్ దగ్గర ఉన్న వాగ్దేవి డిగ్రీ కాలేజీ ముందు విద్యార్థులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటి వరకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసుకొని పై చదువులు చదువుకోవడానికి వెళ్లాలంటే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని ఇబ్బందులను గురిచేయ్యటంతో విద్యార్థులు మధ్యలోనే చదువులు ఆపాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఓట్లతో గెలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల పక్షాన ఉండటం లేదని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రములో విద్యాశాఖకు మంత్రినీ కేటాయించకపోవడం సిగ్గు చెటని మంద నరేష్ అన్నారు. ఇప్పటికైనా సీఎం స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ అన్నారు, లేకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏభివిఎస్ఎఫ్ నాయకులు విజయ్ కిరణ్, రాహుల్, సాయి, వెంకటేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం

ధర్మసాగర్ ఆగస్టు 22 (ప్రభాతవార్త):



కార్మికుల న్యాయమైన సమస్యలు తీర్చాలంటూ అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మిక సమస్యల పరిస్కారదిశగా పని చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకువెళతాననీ 55 సం నిండిన ప్రతి కార్మికునికి పెన్షన్ సౌకర్యం కల్పించటం కార్మికుని కార్డు శాశ్వత కాలం పని చేసేలా చూడటం ఆక్సిడెంట్ లో చనిపోయిన కార్మికునికి 10లక్షల ఆర్థిక సాయం అందించడం సాధారణంగా చనిపోయిన కార్మికునికి 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించడం కార్మిక వెల్ఫేర్ బోర్డుకి కార్మికుడిని చైర్మెన్ చేయడం కార్మికుల వృద్ధి కోసం 10 లక్షల లోన్ సౌకర్యం కల్పించడం వంటి న్యాయపరమైన డిమాండ్ల ను తీర్చేలా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి నావంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థినీ ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా చదువు కొనసాగించాలి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 22 :



స్థానిక పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) హనుమకొండలో బుధవారం నాడు "రీసెంట్ ట్రెండ్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ కెమికల్ అండ్ అలైడ్ సైన్సెస్ రీసెర్చ్ " అనే అంశంపై రసాయన శాస్త్ర విభాగం నిర్వహిస్తున్న రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్. బి.చంద్రమోళి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డు గ్రహీత ఎన్.రవి మాట్లాడుతూ రసాయన శాస్త్రం మానవ నిత్యజీవితంలో విడదీయ రాని భాగంగా ఉందని ఈ జాతీయ సదస్సు తెలియజేస్తున్నదని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని తదనుగుణంగాపట్టుదల, లక్ష్య నిర్దేశనంతో కష్టపడి చదివితే ఉన్నత ఉద్యోగాలను సాధించవచ్చునీ, ప్రతి విద్యార్థినీ ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా తమ చదువును కొనసాగించాలని అన్నారు

వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, హనుమకొండ ఎస్ ఐ సతీష్, సీఐ శ్యాంప్రసాద్, సదస్సు కో కన్వీనర్ డాక్టర్ ఎం ప్రశాంతి, ఐ క్యూ ఏ సీ కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు, డా. ఉదయశ్రీ, బాలరాజు,జ్యోతి అధ్యాపకులు డా. సారంగపాణి, డా.అరుణ ,డా. బి యుగంధర్, మరియు భోధన బోధనేతర సిబ్బంది,ఇతర కళాశాలల అధ్యాపకులు,పరిశోధకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు ఏమైంది.

ప్రభాతవార్త సుబేదారి

: బీసీలకు అన్ని రంగాలలో మేలు చేస్తామని చెప్పి, కామారెడ్డిలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ లోని అంశాలు ఏమయ్యాయని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ గౌడ కల్లుగీతా వృత్తిదారుల ఉపాధిని పెంచే విధంగా నూతన మద్యం పాలసీని పున సమీక్షి ంచాలని ఆయన కోరారు. గౌడ్ లకు 25!! వైన్ షాపుల్లో రిజర్వేషన్లు ఇచ్చి, కామారెడ్డి డిక్లరేషన్ హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కల్లుగీతా కార్మికులకు వైన్ షాపులు ఇవ్వాలని, మద్యం షాపుల వల్ల గీతా కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, అందుకే గౌడన్నలకు 25!! రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఇప్పటికే గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం బెల్టు షాపులు నడవడంతో కల్లు అమ్ముడుపోక గీతా కార్మికులు, గౌడ కులస్తులు ఉన్న ఒక ఆధారమైన ఉపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15!! ఉన్న ఈ మద్యం షాపులను 25!! పెంచడానికి గౌడ సొసైటీ కి ఆదేశాలను ఇచ్చి గౌడ కులస్తులను ప్రోత్సహించాలని కోరారు. పాత పద్ధతిలోనే టెండర్లను నిర్వహిస్తే గౌడ కులస్తులమంతా మద్యం టెండర్ల ప్రక్రియను అడ్డుకుంటామని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ హెచ్చరించారు.

## కే డి సి లో లాజికల్ మ్యూజికల్ మెథడ్స్ బై యూజింగ్ వేదిక్ మ్యాథమెటిక్స్ కార్యశాల

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 22 :

స్థానిక కాకతీయ ప్రభుత్వ కళాశాల (అటానమస్) నందు శుక్రవారం నాడు లాజికల్ అండ్ మ్యూజికల్ మెథడ్స్ బై యూజింగ్ వేదిక్ మ్యాథమెటిక్స్ మీద ఒక రోజు వర్క్ షాప్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తులుగా డాక్టర్ అడ్లూరు నరసింహ మూర్తి మరియు నన్నపరాజు రామేశ్వర రాజు హాజరయ్యారు. విద్యార్థుల ఉద్దేశించి ముఖ్య వక్తలు గణితశాస్త్రంలో సమస్యల పరిష్కారానికి సులభ పద్ధతులను వివరించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో రాణించినట్లైతే జీవితంలో అన్ని రంగాలలో ముందు ఉండటానికి సాధ్య మవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ ఈ కొమురయ్య మాట్లాడుతూ గణితంలో మంచి పట్టు సాధించి జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీ లత ఐక్యూసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనాథ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శివ నాగ శీను,స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ రవి కుమార్ మరియు గణితశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఏ సత్య నారాయణ డాక్టర్ డి వెంకన్న,టి నరహరి ఐ మంగమ్మ బండి వేణు ఇంకా ఇతర విభాగాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ చివరలో విద్యార్థులకు, కళాశాల గ్రంధాలయానికి, వక్తలు ఆయా రంగాల్లో రచించిన పుస్తకాలను ఉచితంగా బహుకరించారు.

# కేంద్రంతో రైతన్నకు ఎరువు కరువు

## స్థానిక ఎన్నికలకు 42శాతం రిజర్వేషన్లతో రైతులను బిఆర్ఎస్ రెచ్చగొడుతుంది: మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి ఆగస్టు 22 ప్రభాతవార్త:** కేంద్రం తెలంగాణ రైతన్నకు ఎరువు కరువు చేస్తుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం రోజునఖి పనుల జాతరఖిప్రారంభ కార్యక్రమంలో భాగంగా మల్లారం గ్రామంలో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, వీర్లగడ్డ లో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి పొన్నంప్రభాకర్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను తొలగించేందుకు ప్రభుత్వం కార్యాక్రమాలను పనుల జాతర ద్వారా పూర్తి చేస్తారని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్ట ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారని ఈనాడు నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు పూర్తిచేసి రైతులు ఆదాయం పెంచుతామని అన్నారు. కేంద్రం చేతిలో విత్తనాలు విద్యుత్ ఎరువులు ఉన్నాయని ఎరువుల పంపిణీ రైతాంగానికి కేంద్రం అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతన్నకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతన్న టిఆర్ఎస్ రెచ్చగొడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ డిక్లరేషన్ పై ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఇల్లు తిరిగి సమాచారాన్ని సేకరించాలని అన్నారు. తెలంగాణలోస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42!! రిజర్వేషన్లతో జరుగుతాయని అన్నారు. రాష్ట్రాన్ని సాధించుకున్న తీరుగా కేంద్ర ప్రభుత్వంపై జేఏసీగా ఏర్పడి ఒత్తిడి చేసి రిజర్వేషన్లు సాధించుకోవాలని అన్నారు. ముస్లింల పేరుతో బిజెపి రిజర్వేషన్లను అడ్డుకుంటుందని శాసనసభలో బిల్లు పెట్టనప్పుడు బిజెపి సపోర్ట్ చేసిందని రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలు అనుగుణంగా రిజర్వేషన్లు చేయాలని కేంద్ర ప్రభుత్వ సంస్థలు అడగలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## విధులు సమర్థవంతంగా పూర్తి చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ క్రైం ఆగస్టు 22 ప్రభాతవార్త**




పోలీస్ అధికారులకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వర్తించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సింగ్ తెలియజేశారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్ ఇన్స్ స్పెక్టర్లు పదోన్నతి పొందిన రమేష్, కుమార్ స్వామి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ మర్యాద పూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్ర చిహ్నాలు అలంకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పనిచేసి ప్రజల అభిమానాన్ని పొందాలని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. సి. ఆర్. బి ఏసీపీ డేవిడ్ రాజు, ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భారీ వరదలు తట్టుకోవడానికి స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

### శుభ్ కన్సల్టెన్సీ వారి ఆధ్వర్యం లో దృశ్య మాధ్యమ ప్రదర్శన

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**



భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్,ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించి మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటు తో పాటు సమస్యాత్మకం గా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ప్రాంతాల పై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ శంకర్ చౌహాన్ డి ఈ లు హర్షవర్ధన్ మధుసూదన్ డి ఈ లు ఏ ఈ లు కన్సల్టెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ధనమైసమ్మ ఆలయంలో చిత్రపటం అందజేత

**వరంగల్ క్రైం ఆగస్టు22 ప్రభాతవార్త**

ఖిలా వరంగల్ మెట్లభావి ధనమైసమ్మ ఆలయంలో వడ్డె కళావతి అమ్మవారి చిత్ర పటం అందజేశారు. అనంతరం శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని స్థానిక మహిళలతో కలిసి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాధాలు అందించారు. శ్రావణమాసం పురస్కరించుకొని భక్తులు స్థానిక మహిళలు భక్తి శ్రద్దలతో పూజలు చేసిన ప్రతీ ఒక్క కుటుంబాన్ని అమ్మవారు ఆశీర్వాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తోట సంధ్య, వడ్డె కళావతి, మోదుగుల వాణిశ్రీ, అనిత, సంధ్య, వడ్డె శ్రీమాన్, తదితరులు పాల్గొన్నారు.

## క్షణికావేశంలో నేరాలకు పాల్పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### -సమర్థవంతంగా పని చేసిన అధికారులకు ఎస్పీ సన్మానం

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

నిందితులకు కోర్టు నందు శిక్ష పడడంలో సమర్థవంతంగా పనిచేసిన, పిపి, పోలీసు అధికారులను ఎస్పీ కిరణ్ ఖరే సన్మానించి, అభిందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలానికి చెందిన ఇద్దరు నిందితులకు గురువారం హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడటంతో పాటు, కీలకమైన కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా పనిచేస్తున్న పిపి ఎదులాపురం శ్రీనివాస్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, సిఐ నాగార్జునరావు, మహా ముత్తారం ఎస్సై మహేందర్ కుమార్, కోర్టు లైజెనింగ్ ఆఫీసర్ వెంకన్న, కోర్టు డ్యూటీ ఆఫీసర్ కానిస్టేబుల్ రమేష్‌ను శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కిరణ్ ఖరే మెమంటోలు అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు. మహాముత్తారం మండల పరిధిలో మార్చి నెలలో మహబూబ్‌పల్లికి చెందిన అర్నేని నరేష్ అనే వ్యక్తి మహిళను అత్యాచార చేసిన కేసులో 10 సంవత్సరాల 6 నెలల జైలు శిక్ష , మరియు ఇదే నెలలో కనుకునూరు గ్రామానికి చెందిన అట్టెం మల్లయ్య అనే వ్యక్తి మండలానికి చెందిన ఒక మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో 20సంవత్సరాల జైలు శిక్ష, 25వేల రూపాయల జరిమానా, అలాగే ఏప్రిల్ నెలలో మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడైన గౌరవేణి అర్జున్ అనే వ్యక్తికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధించడం అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..జిల్లాలో ఎవరు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, తప్పు చేస్తే చట్ట పరంగా శిక్ష నుంచి తప్పించుకోలేరని అన్నారు. క్షణికావేశంలో గాని, మద్యం మత్తులో గాని నేరాలకు పాల్పడి, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. ఆలాగే పోలీసు అధికారులు భవిష్యత్తులో కేసుల నుంచి నిందితులు తప్పించుకోకుండా, సమర్థవంతంగా పనిచేయాలని అన్నారు.




## పనుల జాతరను వినియోగించుకోవాలి

### జడ్పీ సీఈవో.విద్యాలత

**ప్రభాత వార్త ఎల్కతుర్తి**

మండల కేంద్రంలో జెడ్పి సీఈవో విద్యాలత అకస్మాకంగా హాజరయ్యారు.. శుక్రవారం రోజున నూతనంగా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలో గ్రామ సభకు హాజరై ఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు ఈ జి ఎస్ సిబ్బంది తొ మాట్లడుతూ ప్రతి ఒక్క గ్రామంలోవెంటనే పనులు ప్రారంభించాలనిఅన్నారు శుక్రవారం రోజున పనుల జాతర లో భాగంగా మండలం లో పశువులదొడ్లు కోళ్ల పెంపకం లాంటి పనుల కోసం 16 మంది రైతులు ముగ్గులు పోసి ప్రారంభించినట్లు ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ తెలిపారు ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో భాగంగా కొత్తగా నిర్మించబోయే పనులు అంగన్వాడి భవనాల నిర్మాణాలు. గ్రామపంచాయతీ భవ్నన నిర్మాణాలు. పశువుల కొట్టలు నిర్మాణాలు కోళ్ల షెడ్లు. గొర్ల మేకల షెడ్లు. బావుల తవ్వకాలు. ఉమ్మడి భూములలో చెరువుల పెంపకం. అంతర్గత సిసి రోడ్లు వ్యక్తిగత చెరువుల చేపల పెంపకం. మొదలగునవి పనుల జాతరలో రైతులు వినియోగించుకోవాలని అన్నారు రైతులకు సొంత భూములు కలిగి ఉండి పట్టాదారు పాసు పుస్తకాలు కలిగి ఉండాలని ఈ సందర్భంగా అన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు విని యోగంచు కోవాలని కోరారు రైతులు అవకాశం ఉన్నవారు ఎంపీడీవో కార్యాలయం లో కానీ గ్రామ సెక్రెటరీ గాని ఈజీఎస్ అధికారులను సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓతో పాటు స్థానిక ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్ ఏపీవో అనిత శ్రీకాంత్ సెక్రటరీ శ్రీనివాస్ టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్లు కారోబార్ ప్రజలు రైతులు హాజరయ్యారు.



# మా కుటుంబానికి జీవనాధారం ఈదేవాలయం..!

**- సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో**

**మాజీ అర్చకుల కుటుంబం నిరసన**

**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

శ్రీ కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానంలో తమ కుటుంబానికి ఉద్యోగం కల్పించి తమకు న్యాయం చేయమని కొడవటూరు సిద్దేశ్వర దేవస్థానం మాజీ అర్చకులు సంగమేశ్వర కుటుంబం సిద్దేశ్వరస్వామి దేవస్థానం ఎదురుగా బ్యానర్లతో శాంతియుతగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ అర్చకులు సంగమేశ్వర కుమారుడు ఓంకార్ మాట్లాడుతూ మఠం సంగమేశ్వర్ మానాన్న ఈ దేవస్థానంలో సీనియర్ అర్చకులు అని, ఈ దేవస్థానంలో 1987 నుంచి 1990సంవత్సరంలో స్వామివారి సన్నిధిలో ఉచిత అర్చకసేవ చేశారు. 1991లో దేవాదాయ, ధర్మాదాయశాఖ వారి ఆధ్వర్యంలో 150రూపాయ మొదటి జీతంతో అర్చక ఉద్యోగంలో చేరారు. మా నాన్న సంగమేశ్వర గత 33 సంవత్సరాలుగా ఒక్కడే అర్చక ఉద్యోగం చేస్తున్నారు. కాగా, మా నాన్న సంగమేశ్వర్ పదవీవిరమణ పొంది నెలల



తరబడి కావొస్తుంది. మానాన్న పదవి విరమణతో మా కుటుంబానికి ఎలాంటి జీవనాధారం లేకుండా అవుతుందని, మా నాన్నకు మేము ముగ్గురు కుమారులం ఆ ముగ్గురిలో ఒక్కరికి కూడా ఈ దేవస్థానంలో ఎలాంటి ఉద్యోగం లేదు. సిద్దేశ్వర దేవస్థానంలో పరిచారక పోస్టు ఖాళిగా ఉన్న నోటిఫికేషన్ వేశారు. కాని ఎందుకు నోటిఫికేషన్ నిలిపివేశారని ప్రశ్నించారు. పరిచారక ఉద్యోగానికి నాకు అన్ని విధాలుగా అర్హుడ్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ, నిర్వహించిన ప్రవేశ, వర, ప్రవర పరీక్షలలో మూడు పరీక్షలలో ఉత్తీర్ణత అయ్యాను. ఈ దేవాదాయ ధర్మదాయ శాఖ నోటిఫికేషన్ వేసేలోపు మా వయసు అర్హత దాటిపోయేలా ఉంది. మాకు కనీసం అర్హత వయసు ఉన్నప్పుడు నోటిఫికేషన్ మా కుటుంబంలో అందరికీ ఉద్యోగాలు వచ్చుకాదా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ వేసినప్పుడు మేము పదని వ్యక్తులు నోటిఫికేషన్ నిలుపుదల కోసం హైకోర్టులో కేసు వేయడం ఎంతవరకు సమంజసం అని వారిని ప్రశ్నించారు. మీరు నోటిఫికేషన్ వెయ్యకపోవడం వల్లనే తీసిన దేవస్థానం నమ్ముకున్న మేము రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తమకు న్యాయంజరిగే వరకూ ఈ నిరసన పోరాటం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మఠం ఓంకార్, మఠం నందీశ్వర్, చంద్రప్రకాష్, చరణ్‌కుమార్, కిషోర్, కోటేశ్వర్, సాయి, మహేష్, సంగమేశ్వర్, జగన్మాత, లీల, రేణుక, అంబిక, అనసూయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**- డీసీపీ బి.రాజమహేంద్రనాయక్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**




గణేష్ నవరాత్రి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ సూచించారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో జనగామ సీఐ పి.దామోదర్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు ఉన్నతాధికారులతోపాటు జిల్లాకేంద్రంలోని అన్నిమతాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా అందరూ సోదరభావంతో అందరూ కలిసికట్టుగా సహకరించుకుంటు ఉత్సవాలను జరుపుకోవాలన్నారు. జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న గణేష్ మండపాల నిర్వాహకులు ఆయా పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యేక యాప్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వినాయక మండపాల్లో, నవరాత్రుల అనంతరం నిమజ్జనం నిర్వహించే సందర్భాల్లో డీజేలు ఏర్పాటు చేయడానికి అనుమతి లేదన్నారు. అన్నిగ్రామాలు, మండలాల్లోని మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని తెలిపారు. సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ, జిల్లాలోని అన్నిమండలాల సీఐలు, ఎస్ఐలతోపాటు మతాల ప్రతినిధులు హాజరయ్యారు.

## కిష్టబావి గణపతి ఆలయం వద్ద గుంజపూజ

**జనగామ టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :**



జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల మహోత్సవానికి అయ్యగారు కృష్ణమాచార్యులు శుక్రవారం గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలతో దీప, ధూప, నైవేద్యాలతో అలంకరించిన తర్వాత గుంజపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ఆలయ కార్యకర్తలు గజేనేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, విరాట్ శేషు, దుబాయ్‌శీను. గట్టు దామోదర్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్, దుప్పటి సోమయ్య, కట్కూరి శ్రీనివాస్, శంకర్ ప్రసాద్, బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ, గోగికల్ బాలాజీ, మిట్టు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పనుల జాతర ప్రారంభం

**తరిగొప్పుల, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రజలను మరింత భాగస్వాములను చేసేందుకు పనుల జాతర 2025 పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలకేంద్రంతోపాటు అంకుశపురం, అక్కరాజుపల్లి, సోలిపురం, మాన్సింగ్ తండా తదితర గ్రామాలలో స్పెషల్ ఆఫిసర్‌లు, తహసీల్దార్, ఎంపిడిఓ ఆధ్వర్యంలో పనుల నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్ పథకంలో పశువుల కొట్టాలు, మేకలు, కోళ్ల షెడ్లు,కమ్యూనిటీ భవనాలు, ఫాంఫండ్, ఫిష్ ఫండ్, కంపోస్ట్ గుంతలు, వ్యవసాయ బావులు, తోటలు, తదితర పనులను గ్రామాల అభివృద్ధికై ప్రభుత్వం అందిస్తుందని, దీనికి ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

**రఘునాథపల్లి, ఆగస్టు 22 ప్రభాతవార్త :**




జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేషకుమార్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని కమ్యూనిటి హాల్లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామి పథకంలో కూలీలకు పనులు కల్పించడమే కాకుండా, వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులను కల్పించనున్నామన్నారు. పశువుల కొట్టాలు, కోళ్లు, గొర్రెల షెడ్లు, ఎరువుల తయారి కేంద్రాలు, తదితర పనులు ఉపాధిలో చేసుకొని లబ్దిపొందాలన్నారు. మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను రూ.10లక్షలతో అభివృద్ధి చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధిలో పనిదినాలు ఎక్కువ రోజులు పనిచేసిన కూలీలు, పారిశుధ్య కార్మికులను అధికారులతో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయా చైర్మన్ మారుజోడు రాంబాబు, స్పెషల్ ఆఫీసర్ కొదండరామ్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఇంచార్జి ఏపీఎం ఎల్లాస్వామి, పంచాయితి కార్యదర్శి మధు, సీసీలు రీనావతి, సంపత్ పాల్గొన్నారు.

## కేసిరెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

**బచ్చన్నపేట, ఆగస్టు 22 ప్రభాతవార్త :**



గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేయడంలో వెనుకంజ వేయనని బీఆర్ఎస్ నేత, సామాజిక సేవా కార్యకర్త మల్లవరం వెంకటేశ్వర్రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో వాటర్‌ప్లాంటుకు మరమ్మతుకు గురికాగా, వెంకటేశ్వర్‌రెడ్డి మోటరు ఇతరత్రా మెటీరీయల్ కొనుగోలు చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడొద్దన్న లక్ష్యంతో ప్లాంటుకు మరమ్మతులు చేయించామన్నారు. పేదప్రజల పక్షాన తాను నిలబడుతానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్, టైలర్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గాలి తిరుపతి, నల్లగొప్పుల బాలరాజు, యాదండ్ల తిరుపతిగౌడ్, బందెల రాజు, బాపిరాజు, నర్ర దామోదర్, సంతోష్ కుమార్ గౌడ్, మామిడాల సాగర్, ప్రశాంత్గౌడ్, అంబదాసు, భాస్కర్ గౌడ్, అనిల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఆర్‌టీల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**- గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమకళ**

**జనగామ టౌన్, ఆగస్టు 22 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్‌టీ ఎస్‌జీటీ, పీఈటీ, స్కూల్ అసిస్టెంట్ మాథ్స్‌లో పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించడమైనందని హన్మకొండ జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమకళ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఖాళీలు 1, పీఈటి 1, ఎస్. జి. టి. 2, మొత్తం గా నాలుగు ఖాళీలు ఉన్నాయన్నారు.స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బాలికల పాఠశాలల్లో మహిళ అభ్యర్థులను నియమించడం జరుగుతుందన్నారు.1వ తరగతి నుండి 7వ తరగతి వరకు (వరుసగా 4 సంవత్సరములు) జనగాం జిల్లాలో చదివిన అభ్యర్థులు ఆ జిల్లా స్థానికులుగా పరిగణించబడతారన్నారు. ఎస్‌జీటీ కొరకు ఇంటర్మీడియేట్, డీఈడీ, టీఈటీ పేపర్-1 తప్పని సరిగా పాస్‌అయి ఉండవలెను, స్కూల్ అసిస్టెంట్ మాథ్స్ బీఎస్సీ, బీఈడీతో టెట్ పాస్ అయి ఉండాలని, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ కొరకు యుజీడీపీఈడీ / బీపీఈడి ట్రైనింగ్ పాస్ అయి ఉండాలన్నారు. జనగామ జిల్లా స్థానిక అభ్యర్థులను వ్రాతపరీక్ష, డెమో పరీక్ష ద్వార ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గతంలో దిగువపేర్కొన్న విషయంలో సి.ఆర్.టిలుగా పని చేసిన అభ్యర్థులకు దరఖాస్తు చేసికోనుటలో ప్రోత్సాహం ఇవ్వబడుతుందన్నారు.ఈనెల 21వ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని దరఖాస్తుల స్వీకరణకు చివరి ఈనెల30న సాయంత్రం 5గం.ల వరకు ఉంటుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సరైన ధ్రువపత్రాలతో పూర్తి చేసిన ధరఖాస్తులను హనుమకొండలోని అంబేద్కర్ భవనం ఎదురుగా, అశోక కాలనీలో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ప్రకటన ద్వారా కోరారు.

# ఉపాధిహామి పనులను సద్వినియోగ పరుచుకోవాలి

**-పనుల జాతర పనులను**

**ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి**

నల్లబెల్లి, ఆగస్టు 22, ప్రభాతవార్త

జాబ్ కార్డు ఉన్న ఉపాధిహామి కూలీ తప్పనిసరిగా మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగ పరుచుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచించారు. మండలంలోని కొండాయిల్‌పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఇటీవల కొండాయిల్‌పల్లి గ్రామానికి చెందిన కొలగాని రామారావు అనే రైతుకు గొర్రెల పెంపకం ఫామ్‌హౌజ్ మంజూరి కాగా దానికి సంబంధించిన పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నాడు యూపీఏ ప్రభుత్వం 2005 సంవత్సరంలో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రజలు వలస కూలీలుగా వెళ్లకుండా అప్పటి కేంద్ర ప్రభుత్వం మహాత్మగాంధ్రీ జాతీయ ఉపాధిహామి పథకాన్ని ప్రారంభించి వలస కూలీలను నివారించి ఎవరు ఎక్కడ ఉంటున్నారో అక్కడనే పనులు కల్పించే విధంగా



చట్టం చేయడం అభినందనీయమని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే నేడు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు చిన్న సన్నకారు రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా భలోపేతం కావడం కోసం మరెన్నో పథకాలను ముందుకు తీసుకొచ్చి ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని ఆయన తెలియజేశారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలతో మాట్లాడటంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాటతప్పని మడుమ తిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అర్హులైన నిరుపేదలకు పక్కా ఇండ్లు నిర్మించేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వం సూచించిన విధంగా గృహ నిర్మాణ పనులు చేపట్టినప్పటికి బిల్లులు చెల్లించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే దొంతి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోని ఏ ఒక్క రూపాయి పెండింగ్‌లో ఉండకుండా ప్రభుత్వ సూచనల మేరకు లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించాల్సిందే అని ఆయన ఆదేశించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పంచాయతీ రాజ్‌శాఖా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యేతో పాటు అధికారులు సైతం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రేణుకదేవి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక తహసీల్దార్ ముప్పుకృష్ణ ఎంపిడివో రవి, మండల విద్యాధికారి అనురాధ, ఏపీఎం సుధాకర్, ఈజీఎస్ ఏపీవో వెంకటనారాయణ, వివిధ శాఖల అధికారులు, రైతులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, మహిళా సంఘాలకు సంబంధించిన గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## పాఠశాలల యజమానులు ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయాలి

**జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్**

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



అన్ని పాఠశాలల యజమానులు ఈనెల 30 లోపు ఇన్స్పైర్ నామినేషన్‌లు పూర్తిచేయాలని జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇన్స్పైర్ మండల కమిటీ సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ, పంచాయతీ రాజ్, ప్రైవేటు పాఠశాలలకు చెందిన యజమానులు చొరవ చూపి గడువులోపు ఇన్స్పైర్ నామినేషన్ పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కొర్ర సారయ్య కమిటీ సభ్యులు జి. కిరణ్ ఈ. చంద్రశేఖర్, పి. కుమారస్వామి, పి. శ్యాంప్రసాద్, సిఆర్పి సునీల్ లు పాల్గొన్నారు.

# నెక్కొండ మున్సిపాలిటి ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి చేయాలి

**-మాజీ ఎంపిపి**

**గటికి అజయ్‌కుమార్**

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

నెక్కొండను మున్సిపాలిటీ చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే మాధవ రెడ్డి కృషి చేయాలని మాజీ ఎంపీపీ అజయ్ కుమార్ కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెక్కొండ, కేసముద్రం గత సంవత్సరాలుగా సమాన స్థాయిలో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. రాష్ట్రంలో అత్యధిక గ్రామాలు ఉన్న మండలాల్లో నెక్కొండ మండలం ఒక్కటని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసముద్రం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జనాభా పరంగా ముందున్న నెక్కొండ అభివృద్ధి నోచుకోవడం



లేదన్నారు. మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయడానికి స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఇటీవల కేసముద్రం మండలం మున్సిపాలిటీగా అభివృద్ధి చెయడంతో పాటు, డిగ్రీ కళాశాల,పాలిటెక్నిక్ కళాశాల, అగ్నిమాపక కేంద్రం ను ఏర్పాటు చేశారు. పెద్ద మండలమైన నెక్కొండను కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ ఏర్పాటు కోసం గతంలో తీర్మాణం చేసినప్పటికి ఎలాంటి కదలిక లేదన్నారు.వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల వరకు నెక్కొండ ను మున్సిపాలిటీ చేసి ఎన్నికలకు ముందు వెళ్లేలా ఎమ్మెల్యే, స్థానిక నాయకులు కృషి చెయ్యాలని కోరారు. అదే విధంగా మండల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కృషి చేయాలని కోరారు తన వెంట వడ్డే సురేష్,కాసు మల్లికార్జున్ రెడ్డి, ఎండీ పాషా తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా వాడకంతో అధిక దిగుబడులు

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



నానో యూరియా వాడకంతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ అధికారి కృష్ణకుమార్ అన్నారు. శుక్రవారం మహేశ్వరం గ్రామంలో వడల శ్రీను పత్తి పొలంలో నానో యూరియా వడకంతో ప్రయోజనాలు తెలియచేస్తు డ్రోన్ పరికరంతో నానో యూరియాను పిచికారీ చేసి, నానో యూరియా స్ప్రే చేయటం వల్ల యూరియా ఉపయోగము పెరుగుతుందని, నేల యొక్క ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ లో వ్యవసాయ విస్తరణాధికారి అశోక్, వినయ్కర్ రైతులు మల్లాల్ రావు, మాతృ, శ్రీను, రమేష్ పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త

మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల జాతర ప్రారంభోత్సవ నూతన పనుల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతన పనులకు శంకుస్థాపన చేసి పూర్తయిన పనులను ప్రారంభించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఉపాధి కల్పించడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు ఉపాధి హామీ పథకంలో ఉద్యానవనం పంట సాగులో సబ్సిడీ ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ మన్నించే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. ఆయిల్ ఫామ్ పండ్ల తోటలు వంటి పంటలను సాగు చేయాలని



చెప్పారు గొర్రెలు గేదెల షెడ్లకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీ సమీపంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వర్షపునూరి వెళ్లడానికి త్వరలోనే కల్వర్టు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో రోడ్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు అనంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, అడిషనల్ పీడీ రేణుక, టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలయి శ్రీనివాస్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు భక్కి అశోక్, డిసిసి కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయి కృష్ణ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్ చౌహన్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, కార్యదర్శి కర్ర చెన్న రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కక్కెర్ల నాగయ్య, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, అప్పలరావు పెట గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్, ఉపసర్పంచ్ ఉడుగుల అశోక్, వడ్డే యాకంబ్రం, తదితరులు పాల్గొన్నారు.

## బిచ్చనాయక్‌ను సన్మానించిన టిపిసిసి సభ్యులు

నెక్కొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త



బంజారా సేవాలాల్ సమాజ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన భూక్యా బిచ్చనాయక్‌ని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ,వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్, లావుడ్య తిరుమల్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, అప్పలరావు పేట్ మాజీ ఉపసర్పంచ్ ఊడ్గుల అశోక్, బానోత్ బాలాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

మహాముత్తారం, ఆగష్టు 22, ప్రభాతవార్త



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మహాముత్తారం మండలం యామాన్‌పల్లి గ్రామానికి చెందిన రత్నం జెనయ్య, కుందారపు లక్షి ్మ దినకర్మలో కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షులు రామోజీ, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు అట్టెం వెంకయ్య, నాయకులు అట్టెం శ్రీనివాస్, రమణాకర్, కల్వచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జన జీవన వైవిధ్య విధానమే జానపదాలు

**-గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు**

**-బల్లి సురేందర్ కళాకారునికి ఘన సన్మానం**

కాళేశ్వరం, ఆగష్టు 22, ప్రభాతవార్త



ప్రపంచ జానపద దినోత్సవం సంధర్బంగా ప్రముఖ సీనియర్ జానపద కళాకారుడు, 2004వ సంవత్సరంలో ఢిల్లీ మహాలందర్ స్టేడియంలో 254 బల్లులని తిని లింక్ ఆఫ్ ద రికార్డ్‌కు ఎంపికై, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి, తన కళతో సినిమా ఇండస్ట్రీలో చోటు దక్కించుకొని జై బోలో తెలంగాణ సినిమాలో నటించి అనేక పాటలు పాడిన కళాకారుడు బల్లి సురేందర్‌ను కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..మన సాంస్కృతి, సాంప్రదాయాలను యావత్ ప్రపంచానికి జానా పదాలు చాటుతున్నాయని అన్నారు. జన జీవన వైవిధ్య విధానమే జానపధాలని పేర్కొన్నారు. స్థానిక జానా పద కళాకారులను అందరూ ఆదరించి ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ జిల్లా కాంగ్రెస్ చైర్మన్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, రామ్‌నారాయణ పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో ఘనంగా లక్ష పుష్పార్చన..

కాళేశ్వరం, ఆగష్టు 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయం అనుబంధ ఆలయమైన శుభానంద దేవీ అమ్మవారి ఆలయంలో ఉప ప్రధాన అర్చకులు పనకంటి ఫనీంద్ర శర్మ, అర్చక వేద పండితుల ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష పుష్పార్చున, సామూహిక లలితా సహస్రనామ పారాయణంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్.మహేష్, మహిళలు, గ్రామస్థులు, భక్తులు అధజక సంఖ్యలో పాల్గొన్నారు.





## అంబేద్కర్ భవనం అప్పగించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల, ఆగష్టు 22 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నిర్మించి న అంబేద్కర్ భవనం ను అప్పగించారని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతిపత్రం అందజేశారు. గత మూడేళ్లుగా నిర్మించి ప్రారంభించిన అంబేద్కర్ భవనాన్ని బిల్లుల కోసం కాంట్రాక్టర్ తాళం వేశారని వినతి పత్రంలో తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే గండ్ర నారాయణరావు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అంబేద్కర్ భవనాన్ని అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ సంఘం నాయకులు శనిగరపు మొగిలి, గడ్డం సదానందం, పాము కుంట్ల చందర్, గుర్రం రాజమోళి, గుర్రం శంకర్, తదితరులు ఉన్నారు.

## కలుషిత నీరు త్రాగి విద్యార్థులకు అస్వస్థత

**-ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లలో ఘటన**

భూపాలపల్లి రూరల్, ఆగష్టు 22, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని గాంధీనగర్‌లో ఓ ప్రైవేట్ భవనంలో అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహణ జరుగుతుంది. శుక్రవారం ఉదయం అల్పాహారం చేసిన విద్యార్థులు తాగునీటి కోసం ఆరో ప్లాంట్ వద్దకు వెళ్లి 11 మంది విద్యార్థులు నీటిని తాగారు. అందులో ఒక విద్యార్థి నీళ్ళు వాసన వస్తున్నాయని అక్కడున్న సైన్స్ ఉపాధ్యాయుడికి తెలియజేయడంతో వెంటనే పరుగెత్తుకుని వచ్చి సదరు ఉపాధ్యాయుడు ఆ నీటిని తాగి చూశాడు. ఈ క్రమంలో ఆ నీరు కలుషితమయ్యాయని, నీటిని ఎవరు తాగవద్దని విద్యార్థులకు హెచ్చరించాడు. అప్పటికే ఆ నీళ్ల తాగిన విద్యార్థులు వాంతులు కడుపునొప్పితో ఇబ్బంది పడ్డారు. విషయాన్ని పసిగట్టిన సైన్స్ ఉపాధ్యాయుడు టి .రాజేందర్ వెంటనే ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు కు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఈ నేపథ్యంలో హుటాహుటిన వచ్చిన వెంకటేశ్వర్లు, సైన్స్ ఉపాధ్యాయుడు ఇద్దరు కలిసి 11 మంది విద్యార్థులను సమీపంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో పాఠశాలలో ఐదు నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు రాహుల్, అరవింద్, లక్ష ్మణ్, శివ, మహేష్ ,బిట్టు, శ్రావణ్, నాగ చైతన్య, రామ్ చరణ్, అజయ్ కుమార్, ఏ.రామ్ చరణ్‌లు అస్వస్థకు గురయ్యారు. వెంటనే స్పందించిన వైద్యులు విద్యార్థులకు వైద్య సేవలు అందించారు.

## భాజపా నాయకుల అక్రమ అరెస్ట్‌ని ఖండిస్తున్నాం

కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త

కాటారం భాజపా నాయకుల అక్రమ అరెస్ట్ ని ఖండిస్తున్నామని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మార్వాడీ గో బ్యాక్‌ని ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ సెక్రటరీయట్ ముట్టడికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. కాటారం బిజెపి నాయకులను శుక్రవారం ఉదయం 6గంటల ప్రాంతంలో ప్రాంతంలో కాటారం పోలీసులు ముందస్తు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మన భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో గో బ్యాక్ మార్వాడి అనే నకిలీ ఉద్యమం నడుస్తుందని, ఇది ఒక వర్గం వారిని ప్రోత్సహించి వారి ఓటు బ్యాంకు కొరకు ప్రత్యేకించి హిందువులను విడదీయాలనే కుట్రలో భాగంగా చేస్తున్నారని, ఇందులో హిందువులెవరు బాధితులు కావద్దని తెలిపారు. అదేవిధంగా ఈ దేశం మన అందరిదీ అని ఈ దేశంలో ఎవరైనా ఎక్కడైనా కులాలు, మతాలకతీతంగా ఉద్యోగాలు కానీ వ్యాపారాలు గాని చేసుకోవచ్చని, ఇది రాజ్యాంగం మనందరికీ కల్పించిన హక్కు అని చెప్పారు. దీనిని ప్రశ్నించినందుకు బిజెపి నాయకులను అరెస్టు చేయడం ఎంతవరకు న్యాయమని, అలాగే రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని బిజెపి కార్యకర్తలను భయపెట్టాలని చూస్తుందని, ఇది ఎన్నాళ్లో కొనసాగదని ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యంలో ఏదో ఒక రోజు ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు.

జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన హోంగార్డ్స్

చిట్యాల, ఆగష్టు 22 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన బుర్ర రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుమారులైన బుర్ర దేవేందర్ హోంగార్డ్, ఆంధ్రప్రభ విలేఖరి బుర్ర చక్రపాణి, కుటుంబ సభ్యులను మండలంలోని హోంగార్డులంతా కలిసి పరమార్శించి , ఓదార్చారు. అనంతరం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హోంగార్డ్స్ ముత్యాల మొగిలి, బానోతు సీతారాం నాయక్, బొక్కల దేవేందర్, మచ్చ రామస్వామి, బోజ్జపల్లి రాకేష్, రాజయ్య, గంగరాజు, శ్రీనివాస్, కుమారస్వామి, రవీందర్, రమేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత విద్యార్థి నీల విద్యా ప్రగతికి కృషి

**బయోస్టార్ సంస్థ టెరిటరీ మేనేజర్ పిట్ట లక్ష్మణ్**

చిట్యాల, ఆగష్టు 22 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంత విద్యార్థినీల విద్యా ప్రగతికి కోసం కృషి చేస్తామని బయోస్టార్ సంస్థ టెరిటరీ మేనేజర్ పిట్ట లక్ష ్మణ్ స్పష్టం చేశారు. ఈ మేరకు మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలోని ప్రతిభావంతులైన పదవ తరగతి విద్యార్థినిలకు రూ 2500 చొప్పున పదిమంది విద్యార్థులకు స్కాలర్షిప్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిభగల విద్యార్థినిలకు ఆర్థిక ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు ప్రతి ఏడాది స్కాలర్షిప్ లను పంపిణీ చేయడం జరుగుతుందని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభ్యున్నతి కోసం తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నటరాజ్ ఏజెన్సీస్ కంపెనీ డీలర్ రాజు, సంస్థ ప్రతినిధి దేవేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆలయ ఆదాయం రూ.1,04,99,950

కాళేశ్వరం, ఆగష్టు 22, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాసంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు కానుకలు వేసి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయ ఆదాయంరూ.1,04,99,950వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. గత సంవత్సరం శ్రావణ మాసం సందర్భంగా రూ.1,08,44,025 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

# యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తుంది రాష్ట్ర ప్రభుత్వమే

బయ్యారం,ఆగస్టు22,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వమే యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తుందని బిజెపి పార్టీ బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాసన ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్‌లో మిగులు నిల్వలను సకాలంలో కేంద్రానికి లెక్కచూపకుండా దారి మళ్లించారని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపాలని డిమాండ్ చేశారు. ముందస్తు అంచనాలు లేకుండా నివేదికలు పంపకపోవడం, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేంద్రంపై నెపం వేయడం రాష్ట్ర ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం యూరియా కోసం రైతాంగాన్ని అష్టకష్టాలు పెడుతుందని, కేంద్రప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్రానికి కోట్ల రూపాయల సబ్సిడి అందించిందన్నారు. ఇప్పటికైనా రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా యూరియా పంపిణీ చేయాలని లేనియెడల పెద్దఎత్తున ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు.

# సంక్షేమం, అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

-ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల,ఆగస్టు22,ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నబంజర పంచాయతీ పరిధిలోని కట్టుకుంట తండాలో 12లక్షల వ్యయంతో అంగన్వాడి నూతన భవనాన్ని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, ఉపాధి, పల్లెల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. అంగన్వాడి భవనం త్వరితగతిన నాణ్యతా ప్రమాణాతో పూర్తిచేసి వినియోగంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, సొసైటి చైర్మన్ దుర్గాప్రసాద్, ఝూన్సీ లక్ష్మిబాయి, వెంకట్‌లాల్, రమేష్, వెంకటరెడ్డి, రవి, హాతిరాం, నాగేశ్వరరావు, యాకుబ్‌పాషా, పంచాయతీ కార్యదర్శులు మంగిలాల్, రమేష్, నాయకులు శారధ, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గార్ల,ఆగస్టు22,ప్రభాతవార్త:

గార్ల మేజర్ గ్రామానికి చెందిన బాదం సురేందర్(45)శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. మృతుని బార్య రాజేశ్వరి ఇచ్చిన పిర్యాదు మేరకు తన భర్త మత్స్య కార్మికుడు అని చేపలు పట్టే వలల కోసం మోటారుసైకిల్‌పై ఖమ్మం వెళ్లి తిరిగి వస్తుండగా తిర్లాపురం సమీపంలోకి రాగా గార్ల నుండి డోర్నకల్ వైపు వెళ్తున్న ఏటిఏం మిషన్‌లో డబ్బులు సరఫరా చేసే వాహన డ్రైవర్ ఆళ్లగడప తిరుమల రావు అతివేగంగా పోయి మృతుడి మోటారు సైకిల్‌ను ఢీకొట్టడంతో అతను రోడ్డుపై పడగా తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# టీవి సీరియల్ వల్ల బార్య,భర్తల మధ్య గొడవ

బయ్యారం,ఆగస్టు22,ప్రభాతవార్త:

మండలంలోని గౌరారం పంచాయతీ పరిధిలోని కోడిపుంజుల తండాలో టీవి సీరియల్ ఒ కుటుంబంలో చిచ్చురేపింది. భర్త టీవి సీరియల్ చూడొద్దని ఇంట్లో పనిచేసుకోవాలని బార్యను మందలించడంతో బార్యభర్తల మధ్య గొడవ తయారైంది. గురువారం భర్త ఇంటి నుండి పని మీద మహబూబాబాద్‌కు వెళ్లి తిరిగి వచ్చే సరికి తాను చెప్పిన పని చేయలేదని మందలించడంతో టీవి చూస్తున్న బార్య సీరియల్ అయిపోయిన తర్వాత చేస్తానని చెప్పడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. శుక్రవారం మరోసారి వారిద్దరి మధ్య గొడవ పెరుగడంతో బార్య ఇంట్లో ఉన్న గడ్డిమందును కుమారుడి ముందే తాగి చనిపోతానని నోటిదగ్గర పెట్టకోవడంతో తల్లి మందుతాగి చనిపోతుందోనని భయంతో తల్లి చేతిలో ఉన్న మందు తీసుకొని కుమారుడు త్రాగాడు. దీంతో స్థానికులు హుటాహుటిని వైద్యం కోసం మహబూబాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుని పరిస్థితి ఆందోళన కరంగా ఉందని సమాచారం. ఈ విషయంపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా జరిగిన సంఘటన వాస్తవమేనని తమకు ఎవరు పిర్యాదు చేయలేదని తెలిపారు.

# సమస్యలపై పట్టింపు లేని ప్రభుత్వాలు

## రైతులకు సరిపడా యూరియా, పంట రుణాలు తక్షణమే అందించాలి

నర్సంపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త



స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి ప్రదర్శించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. శుక్రవారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయి తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని పేదల నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే ఎక్కడికి అక్కడ ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్డిఓ శ్రీమతి ఉమా రాణి గారికి సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న వంగల రాగసుధ ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబా బాబూరావు నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి అల్లి సాబ్ దామ సాంబయ్య మార్త నాగరాజు అనుమాల రమేష్ కర్నె సాంబయ్య స్వరూప సునీత హరిబాబు సామ్యూల్ గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పివో కే.రాజీవ్‌కుమార్, డా.వనమాల అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన ఇంటి చుట్టు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, సీఏలు రాజు, సుధాకర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, కారోబార్ ముస్కు రాజు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# యూరియా కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు

బయ్యారం,ఆగస్టు22,ప్రభాతవార్త:



తెలంగాణ వ్యాప్తంగా యూరియా కృత్రిమ కొరత సృష్టించిన బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేయడంతో వారు రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని మండలంలోని జగ్గుతండా మాజీ ఉపసర్పంచ్, రైతు గుంజ వీరస్వామి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పటిష్టతను దెబ్బతీసేందుకు రాష్ట్రానికి రావాల్సిన యూరియా సప్లైని తగ్గించి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదన్నారు. పంటలకు సరైన సమయానికి ఎరువులు అందకపోతే పంట దిగుబడి తగ్గితే ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు స్పందించి రైతులకు కావాల్సిన యూరియా అందుబాటులోకి తీసుకరావాలని డిమాండ్ చేశారు.

# ఆదివాసి హక్కుల బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ

బయ్యారం,ఆగస్టు22,ప్రభాతవార్త:



ఆదివాసి హక్కుల పరిరక్షణ, ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న హన్మకొండలోని గిరిజన భవన్‌లో నిర్వహించే బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని తుడుందెబ్బ జాతీయ అధ్యక్షులు రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం సంబందిత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మద్యభారతదేశంలోని ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం దండకారణ్యంలోని ఆదివాసీలను, ఆదివాసీల పక్షాన పోరాడుతున్న మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరిట అంతమొందించాలని పాసిస్ట్ బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు. విద్యార్థులు, మేధావులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలెం కృష్ణ, హరీష్, అశోక్, మల్సూర్, శ్రీధర్, లక్ష్మినారాయణ, రవిబాబు పాల్గొన్నారు.

# ఇందూ జ్ఞానవేధిక ఆధ్వర్యంలో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు22,ప్రభాతవార్త:



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేధిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. ఈ నెల 16నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వేల్పుల సత్యంనగర్ కాలనీలో చివరి రోజు శ్రీకృష్ణ ప్రతిమను కొలువు ప్రాంతం నుండి బస్టాండ్, రైల్వేస్టేషన్ మీదుగా ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వహకులు రజిత, కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి, వీరస్వామి, విజయలలిత, సుమలత, సుష్మ, వంశీ, శ్రీసాయి, రేఖ, స్వరూప, రమేష్, చిన్మయి, బన్నీ, స్రవంతి, శ్రీలత, సంయుక్త, జయసుధ, రామకృష్ణ, నిరోష, సంతోష, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయం పెంపునకు కృషి చేయాలి

**ఈడి సాల్మన్ రాజు**

తొర్రూరు ఆగస్టు 22 ప్రభాతవార్త

ఆర్టీసీ సంస్థ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సాల్మన్ రాజ్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోను కరీంనగర్ జోన్ ఈడీ సందర్శించారు.ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్త రూట్ లకు బస్సుల ఏర్పాటు, వస్తున్న ఆదాయంపై ఈ డీ తొర్రూరు డి ఎం పద్మావతి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేట్ సమావేశంలో ఈడి మాట్లాడుతూ.... ప్రయాణికులను సురక్షి తంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షి త ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.వ్యసనాల జోలికి వెళ్ళవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు సిబ్బంది తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత, ఎంఎఫ్ విజయ్ కుమార్, సూపరిటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.




## హామీలు అమలులో ప్రభుత్వం విఫలం

నర్సింహుల పేట,ఆగస్టు 22,ప్రభాత వార్త



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మే రెడ్డి సురేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో మండలంలోని 22 గ్రామాలలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను గుర్తించి గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు రావడం కోసం ఎన్నో వాగ్దానాలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలు గ్రామాల్లో ఉండే సమస్యలు పరిష్కరించకపోతే బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కార సాధన కోసం పోరాటం చేస్తామని దీనికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు కౌన్సిల్ నెంబర్ గండి రమేష్ గౌడ్ మండల ఉపాధ్యక్షులు నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి జనరల్ సెక్రెటరీ కుమార్ బీజేవైఎం యూత్ ప్రెసిడెంట్ అంజి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎర్ర నితీష్ బూత్ అధ్యక్షుడు రమేష్ కార్యదర్శి ప్రేమ్ మనోజ్ దిలీప్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

తొర్రూరు ఆగస్టు 22 ప్రభాత వార్త




దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేందుకు గ్రామ శాఖల స్థాయి నుండి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ. కేంద్రం లో బిజెపి ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకోని బిహార్ లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహసం చేసిందని వారు పేర్కొన్నారు. బిజెపి మతాన్ని రెచ్చగొట్టి ఆయా ఓట్లను ఐక్యం చేసి ఎన్నికల్లో లబ్ది పొందుతుందన్నారు. ప్రజాస్వామాన్యాన్ని అణచి వేస్తుందని, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందన్నారు.అనంతరం గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గట్టెక్కడానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిల లోకి తీసుకువెళ్ళి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. క్లాసులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు తదితరులున్నారు.

## నేడు మండల కేంద్రంలో తీజ్ వేడుకలు

నర్సింహులపేట,ఆగస్టు 22,ప్రభాతావార్త

నేడు మండల కేంద్రంలో బంజారా హిల్స్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తీజ్ పండుగ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తీజ్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ వేడుకల సందర్భంగా జిల్లాస్థాయి బంజారా నృత్యాలు గ్రూప్ డాన్సులు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి వేడుకలకు ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ హాజరు కావడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు తెలిపారు.

## మహా ధర్నాను విజయవంతం చేయండి

నరసింహుల పేట,ఆగస్టు 22,ప్రభాతావార్త

ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిరక్ష ్యం వహిస్తుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఉపాధ్యాయ సంఘాల యు.ఎస్.పి.సి మండల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూ నేడు హైదరాబాదులోని ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి 317 జీవో బాధిత ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఎంఈఓ డీఈవో పోస్టులు భర్తీ చేయాలని ప్రాథమిక పాఠశాలలో 5571 పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేసి బీఈడీ మరియు డి ఈ డి అరత గల ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడంతో పాటు మోడల్ స్కూల్ కేజీబీవీ టీచర్లు ఎస్ఎస్ఎ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏర్పాటు చేసే మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు వై క్రాంతి కుమార్ యు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం

దుగ్గొండి, ఆగస్టు 22, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం లాంటిదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శుక్రవారం పనుల జాతర సందర్భంగా పశువుల కొట్టంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామి పథకంతో కూరగాయల పెంపకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి నిరుపేద మహిళా పండ్ల తోటలతో అభివృద్ధి చెందాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామితో ఫామ్‌ఫండ్, భూమి అభివృద్ధి పండ్ల తోటల పెంపకం, పశువుల కొట్టాల నిర్మాణం, గొర్రెల పాక నిర్మాణం చేసుకోవచ్చన్నారు. ఇంకుడు గుంతలు, భూగర్భ జలాల అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేసుకోవచ్చన్నారు. వలసలు నివారించి ఉపాధిహామి పథకంలో కూలీగా పనులు చేసుకోవచ్చన్నారు. అనంతరం రాజ్యతండాలో శిలాఫలకంను ప్రారంభించారు. అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎపిడి రేణుకదేవి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఏపీఎం రమేష్, ఏపీవో శ్రీనివాస్, రాంబాబు,

## పట్టా పాస్ బుక్ పై ఒకటే బస్తా

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 22



మండలంలో ని రైతాంగాన్ని యూరియా కొరత వేధిస్తోంది.. నేటికీ సక్రమంగా సరఫరా కాకపోవడంతో రైతులు లబోదిబోమంటున్నా రు యూరియా కొరత అధి కంగా ఉంది. మరో వైపు అధికారులు చూస్తే ఎక్కడా కొరతలేదని చెబుతున్నారు. రైతాంగం మాత్రం యూరియా కోసం సొసైటీల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. అయినా లాభం ఉండడం లేదు. అసలే పంట కాలం. రైతులకు ఎరువులు అందక బయట ప్రాంతాలకు పరు గులు పెడుతున్నారు మండలంలోని రైతు వేదిక వద్ద యూరియా కు రైతులు పడిగాపులు కాస్తున్నారు. రెండు, మూడు రోజులు కాళ్లరిగేలా తిరిగినా ఒక బస్తా కూడా లభించడంలేదని రైతులు వాపో తున్నారు మండలంలోని సహకార సంఘానికి కేవలం ఒక లారీ లోడ్ మాత్రమే రావడంతో శుక్రవారం ఒక బస్తా చొప్పున యూరియా రైతులు సొసైటీ వద్ద క్యూ కట్టారు. గంటల తరబడి లైన్‌లో నిలబడిన కొంత మంది రైతులకు ఒక బస్తా యూరియా లభించగా మరి కొంత మందికి ఆ భాగ్యం కూడా కలగక నిరాశతో వెనుదిరిగారు పదులు సంఖ్యలో అవసరమైన యూరియా బస్తాలు ఒకటో రెండో ఇచ్చి సరి పెట్టుకోమంటే ఎలా గంటూ రైతాంగం ప్రశ్నిస్తున్నారు ఒకవైపు అన్నదాత లకు ఎక్కడా ఎరువుల కొరత ఉండకూడదని ప్రభుత్వం పదేపదే అధికారులకు సూచిస్తున్న ప్పటికీ ఫలితం ఉండడంలేదు పట్టా పాస్ పుస్తకం పై ఒక బస్తా ఇస్తుండడంతో ఏం చేయాలో తోచక ఆందోళన వ్యక్తం చెందు తున్నారు.అధికారులు స్పందించి యూరి యా సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎన్నిక


ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 22



ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ చెడుపాక యాకయ్య ఆధ్వర్యంలో మండలంలోని చిన్ననాగరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక శంకర్ విహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష ్మయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 29వ తారీకు నెక్కొండలో జరిగే పెన్షన్ దారుల సభకు మండలం లో ఉన్న అన్ని గ్రామాల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం చిన్న నాగారం గ్రామ కమిటీ ఎన్నుకోన్నారుఅధ్యక్షులుగా ముత్యాల సుజా ఉపాధ్యక్షులు కొయ్యడి సత్తయ్య ప్రధాన కార్యదర్శి మునుగంటి శోభన్ బాబ, ఎల్లమ్మ,సౌందర్య, తిరుమల్, పాల్గొన్నారు

## చోద్యం చూస్తున్న విద్యుత్ అధికారులు

ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 22



మండల కేంద్రంలోని విద్యుత్ స్తంభాలకు చెట్లపొదలు అల్లుకున్నాయి చెట్ల తీగలు స్తంభం పై వరకు అల్లుకోవడంతో వీటివల్ల ప్రమాదం పొంచి ఉంది మరమత్తు కోసం స్తంబాలు ఎక్కే పరిస్థితి లేకుండా పోతుంది మండల కేంద్రంలోని యాదవ బజారులో కరెంటు స్తంభం చెట్లపొదలు అల్లుకొని తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది నిత్యం విద్యుత్ అధికారులు సిబ్బంది చూస్తున్నారే తప్ప తొలగించడం లేదు స్తంభానికి తీగలు అల్లుకోవడంతో గత రెండు మూడు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ తీగలకు ఉన్న చెట్లను తొలగించాలని మండల ప్రజల కోరుతున్నారు

## అంగన్వాడీ భవన నిర్మాణం కు భూమిపూజా చేసిన మంత్రి సీతక్క

*కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాత వార్త*

పనుల జాతర2025 భాగంగా మండల కేంద్రంలో 12, లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడి కేంద్రానికి రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులను సంతోషంగా ఉంచాలనే ఆనాటి నుంచి వైయస్సార్ కాలం నుంచి ఈనాటి వరకు అనేక విప్లవత్మకమైనటువంటి మార్పులకు శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఆనాటి ఇందిరమ్మ , నెహ్రూ కాలం నుంచి కూడా దేశవ్యాప్తంగా అనేక మార్పులు తీసుకొచ్చి పచ్చదనాన్ని సృష్టించడం కోసం హరిత విప్లవం తీసుకొచ్చి మరెక్కడికక్కడ నదుల మీద ప్రాజెక్టులు కట్టినటువంటి చరిత్ర పంటలు డెవలప్ చేసినటువంటి చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉందన్నారు.కానీ ఈరోజు బిఆర్ఎస్, బీ జే పి పార్టీలు రైతులు వాళ్ల సంతోషిస్తుంటే రైతులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ఈరోజు తెలంగాణ



రాష్ట్రానికి రావాల్సినటువంటి నిధుల విషయంలో గాని యూరియా విషయంలో గాని కరెక్ట్ టైం మీద కట్టడి చేసినటువంటి విషయం మీ అందరికి తెలుసు యూరియ అనేది ఢిల్లీ కేంద్ర ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఉన్నా కేంద్రంలో నుంచి మనకు రాష్ట్రలకు వస్తుందని, వాళ్ళు ఇచ్చే వాళ్ళు ఇవ్వకుండా వాస్తవాలు మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారులెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ భవనానికి భూమి పూజ చేసిన మంత్రి

*గంగారం ఆగస్టు 22ప్రభాత వార్త*

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కనుల జాతర2025, కార్యక్రమంలో భాగంగా పనుల ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టే పనుల భూమి పూజా కార్యక్రమాలు, శుక్రవారం గంగారం మండల కేంద్రలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన, చేసి హరితహారం కార్యక్రమంలో మొక్క నాటారు, అనంతరం గంగారం రైతు వేదికలో 825,రేషన్ కార్డుల పంపిణీ చేశారు, తిరుమలగండి పూట్టల భూపతి గ్రామాల మధ్య 1,కొట్టి 60 లక్షలతో నిధులతో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు, 1, కోటి 50 లక్షల నిధులతో నిర్మించనున్న గంగారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయ నూతన భవన్ నిర్మాణం కోసం భూమి పూజ చేసారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్టవ్యాప్తంగా పనుల జాతర 25, కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహిస్తుందని, గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ, రైతు భరోసా, బీమా, పెట్టుబడి సహాయం, రుణమాఫీ వడ్డీలేని రుణాలు, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, మహ లక్షీ ౹



పథకం అమలు, గృహ జ్యోతి పథకం కింద 500 లకే సబ్సిడీ గ్యాస్ పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు,,..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పి సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, ఏడిఏ శ్రీనివాస్, సిడిపిఓ నిలోఫర్ అజ్మీ, తహసిల్దార్ బాల కృష్ణ, ఏంపిడిఓ మున్నార్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీ రాజ్, వీరభద్రం, విద్యాసాగర్, హౌసింగ్ పీడి రాజయ్య, గంగారం మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు.పాల్గొన్నారు

## 'నల్లతీగలకు' జానపద లెజెండ్ పురస్కారం


*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*



అనారోగ్యం బారిన పడి కదలలేని స్థితిలో ఉండి కూడా తన జానపద గీతాల రచనా ప్రక్రియను కొనసాగిస్తున్న గూడూరుకు చెందిన నల్లతీగల శ్రీనివాస్ 'జానపద లెజెండ్' పురస్కారం అందుకున్నారు. ఈ ప్రాంతంలో గుర్తింపు కలిగిన కళాకారుడిగా పేరు తెచ్చుకున్న శ్రీనివాస్ రచించిన పలు జానపదగేయాలు పాటల రూపంలో ప్రజల్లోకి వెళ్లాయి. జానప గాయకుడిగా, నృత్యకారుడిగా కూడా గుర్తింపు తెచ్చుకున్న శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయినా తన జానపద గీతాల రచనలను మానుకోలేదు. జానపద కళాకారుడిగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న శ్రీనివాస్ పరిశ్రమను గుర్తించిన అంజలి మీడియా గ్రూపు అతనిని 'జానపద లెజెండ్' పురస్కారానికి ఎంపిక చేసింది. ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతికశాఖ, అంజలి మీడియా గ్రూపుల సంయుక్త ఆధ్వర్యంలో హన్మకొండ శ్రీ నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో నిర్వహించిన జానపద జాతర లో శ్రీనివాస్‌కు ఈ పురస్కారం అందజేసారు. ప్రముఖ జానపద కళాకారులు దివంగత దీకొండ సారంగపాణి, కునమల్ల శంకర్‌ల స్మారకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు పలువురు శ్రీనివాస్‌కు ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. జానపద కళాకారుడిగా శ్రీనివాస్ అందిస్తున్న సేవలకు గుర్తింపుగానే ఈ పురస్కారం అందజేసినట్లు అంజలి మీడియా గ్రూపు చైర్మన్ కామిశెట్టి రాజు తెలిపారు.

## పిల్లర్ల గుంతలు పూడ్పించండి

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*



మండలంలోని వెంగంపేటలో నూతనంగా గ్రామపంచాయతి భవన నిర్మాణం కొరకు తీసి వదిలేసిన పిల్లర్ల గుంతలను వెంటనే పూడ్పించాలని ఆ గ్రామస్తులు పలువురు కోరుతున్నారు. గ్రామపంచాయతి భవన నిరా ్మణం మంజూరైందంటూ మూడు మాసాల క్రితం నిర్మాణ పనులు ప్రారంభించి పిల్లర్ల కొరకు గుంతలు తీసారని, ఆ తర్వాత నిర్మాణ పనులు మొదలు పెట్టకుండా పిల్లర్ల గుంతలను అలాగే ఉంచడంతో అవి వర్షపు నీటితో నిండి ప్రమాదకరంగా మారాయని అన్నారు. అటుగా మేతకు వెళ్లిన పశువులు ఈ గుంతల్లో పడుతున్నాయని, పంచాయతి భవన నిర్మాణ పనుల నిలిపివేత గురించి పిఆర్ ఎఇని అడిగితే ఆ పనులు రెండు మాసాల క్రితం రద్దయినట్లు చెప్పారని, అయినా కూడా పిల్లర్ల గుంతలు పూడ్చకుండా అలాగే వదిలేసారని గ్రామస్తులు ఆరోపించారు. ఆడుకోవడానికి వెళ్లే పిల్లలు కూడా ఈ గుంతల్లో పడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా అధికారులు దీనిపై ధృష్టి సారించి పిల్లర్ల గుంతలను వెంటనే పూడ్పించాలని మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్ జరుపుల ఈర్య, దుర్గయ్యలతో పాటు శోభన్‌రెడ్డి, మల్లేష్, యాకయ్య, వెంకటేష్ తదితరులు కోరారు.

## ఎమ్మార్సీ వర్కర్‌కు ఆర్థికసాయం

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

గూడూరు మండల విద్యావనరుల కేంద్రం (ఎమ్మార్సీ)లో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న శీలం ఉమేష్ తల్లి పద ్మ ఇటీవల మృతి చెందగా 'బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో అతనికి ఆర్థికసాయమందించారు. ఒకవైపు తల్లి అనారోగ్యంతో మృతి చెందగా తండ్రి యాకయ్య కూడా గత సంవత్సరం పక్షవాతానికి గురై మంచానపడ్డాడు. ఉమేష్ కూడా శారీరక వికలాంగుడు కావడంతో వారి దయనీయ పరిస్థితిని తెలుసుకొని తమ సంస్థ ద్వారా రూ.6వేల ఆర్థికసాయం అందజేసినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పులి దేవేందర్ తెలిపారు. కాగా శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఉమేష్‌ను పరామర్శించి ఎమ్యీఓ రవికుమార్ చేతుల మీదుగా ఈ మొత్తా_న్ని అందజేసినట్లు తెలిపారు. ఈ మొత్తాన్ని ఫౌండేషన్ సభ్యుల నుండి విరాళంగా సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మారీ ్స సిబ్బంది సుధాకర్, సంపత్, వెంకట్రామ్ పాల్గొన్నారు.




## సకాలంలో యూరియా పంపిణీ చేపట్టాలని ర్యాలీ

*కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాత వార్త*



యూరియా కొరత ప్రభుత్వాలదే బాధ్యత అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, భారత రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ కారా ్యలయం లో డీ టీ కి మెమో రండం ఇవ్వడం అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమ్మన పోయిన వేణు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ఇడంపాక శ్రీశైలం లు మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసి గిరిజన ప్రాంతమైన కొత్తగూడ, గంగారం ప్రాంతాలు పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ఉంటూ ఎక్కువగా వర్షాకాలం పంటలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న , బుర్కా బుచ్చి రాములు, గజ్జి సోమన్న, జంగ సధి, సంగి లింగన్న, లక్ష ్మయ్య, వెంకటేష్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, మాజీ సర్పంచ్ అజ్మీర్ రమేష్, ఆవుల రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ గజ్జి కొమురెల్లి, గుగులోతు సురేష్ మాజీ ఉపసర్పంచ్, దానం వెంకన్న, భూపతి తిరుపతి మాజీ సర్పంచ్, బంగారి నరేష్, రామారావు, మోకాళ్ళ వెంకటేష్, కత్తుల కుమారస్వామి, పస్తం ఎల్లయ్య, జిమ్మిడి శ్రీనివాస్, లంకలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఎం ఆర్ ఎస్ విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె బృందం వైద్య సేవలు

*కొత్తగూడ ఆగస్టు 22 ప్రభాత వార్త*



మండలంలోని పొగుళ్లపల్లి గ్రామంలో ఈ ఎం ఆర్ ఎస్ విద్యార్థులకు ఆర్ బి ఎస్ కె వైద్య బృందం వైద్య సేవలు శుక్రవారం నిర్వహించి మధులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నిస రుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలి.కిచెన్ ,వంట గది, స్టోర్ రూమ్ ను పరిశీలించడం జరిగింది. డా. నిసరుద్దీన్, ఫార్మసీ ఆఫీసర్ బి. సంజీవ్ నాయక్, ఎ ఎన్ ఎం రజిత, రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

*కేసముద్రం,ఆగస్టు 22, ప్రభాత వార్త*

మండలం బిచ్చా నాయక్ తండా లో నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి గుడికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ మండల నాయకుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ రూ.20,000 విలువగల సిమెంటు బస్తాలను విరాళంగా ఆలయ కమిటీ కి అందజేశారు. అడిగితే లేదనకుండా సహృదయంతో ఎన్నో రకాలుగా విరాళాలు అందించే సమ్మయ్యగౌడ్ కు ఆయా గ్రామాల గ్రామదేవతల ఆశీస్సులు ఉంటాయని ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారావత్ సోమని, తేజావత్ మోహన్,గుగులోత్ నరేష్,వాంకుడోత్ రవి, బాధావత్ సంజయ్,ధరావత్ శ్రీనివాస్, భాష, బాలు, ఇస్లావత్ వీరన్న, ,బానోత్ వీరన్న, వెంకన్న, రాజేష్, బాలు,నాగార్జున, అరవింద్, సోమ్లా, రమేష్, రాజా పాల్గొన్నారు.

## కల్వల లో పనుల జాతరు

*కేసముద్రం,ఆగస్టు 22, ప్రభాతవాత్తెలంగాణ*

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు కల్వల గ్రామములో స్పెషల్ ఆఫీసర్ నరేందర్ ఆధ్వర్యం లో జల్లేయాదగిరి ఇంటి వద్ద ఇంకుడు గుంత కు ముగ్గు పోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,ఫీల్డ్ అసిస్టెంట్ మాడల ఉమ,గ్రామ పంచాయతీ సిబ్బంది కందిపాటి నాగరాజు,కందిపాటి శ్యామ్ కుమార్,దాసరి వీరస్వామి,ఆరేపు అనూఫ్,జల్లే హరీష్,లేదల్ల సారయ్య , కందిపాటి వీరయ్య , సురుగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**విద్య,వైద్యం,సంక్షేమ హాస్టల్ లలోజిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని హెచ్చరిక**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ విద్య,వైద్యం,సంక్షేమ హాస్టల్ లలో పారదర్శకత కోసం ఎప్పుడు పరితపిస్తుంటారు. పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలో విద్యా,వైద్యం గిరిజనుల సంక్షేమానికి పెద్దపీటవేసే జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో విద్య, వైద్యం,సంక్షేమ హాస్టల్ లలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీలు చేసేటప్పుడు సంబంధిత శాఖ ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన,హాస్టల్ లో ప్రతి రోజువారి మెను అమలు చేయకపోయినా,విధులు పట్ల సిబ్బంది నిర్ల క్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ క్రమంలో మంగపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించారు. పాఠశాలలో తరగతి గదులను, భోజనశాలను, పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠ్యాంశాల వారిగా పలు ప్రశ్నలు వేస్తూ, వారి



వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాతృభాష తెలుగుతో పాటు ఇంగ్లీష్ భాషలో కూడా పట్టు సాధించాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని, పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి, స్వచ్ఛతపై, పాఠశాలలో తీసుకోవలసిన పారిశుద్ధ్య చర్యలు గురించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును ,ల్యాబ్ టెక్నీషియన్ గదిని,డెలివరీ రూమును, మందుల నిలువలు గదిని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు.ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకెళ్లి ఆరోగ్య వారి పరిస్థితి వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వలా గదులను పరిశీలించి, వైద్య సేవలకు సరిపడా మందులు, ఎమర్జెన్సీ మందుల నిల్వలను ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని, జ్వరముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని,విద్యార్థుల వసతి గృహాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, గ్రామాలలో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్య అధికారి ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు, గ్రామాలలో అమలు తీరును వైద్యాధికారులు, సూపర్వైజర్స్ నిరంతరం పర్యవేక్షి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల తహసిల్దార్ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్. స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ , పద్మ , ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం తయారీదారుల అరెస్ట్

**-నిందితుల నుండి 4లక్షల విలువైన నకిలీ మద్యం స్వాధీనం**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అక్రమ మద్యం తయారీదారులను అరెస్ట్ చేసి వారి నుండి భారీగా నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ మహబూబాబాద్ పట్టణంలోని ఇల్లందు రోడ్డు జ్యోతిబసు నగర్‌లో ఇనాని రాజగోపాల్‌కు చెందిన గోదాములో ఎలాంటి అనుమతి లేకుండా నకిలీ మద్యం తయారు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టౌన్, ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అక్రమ మద్యం తయారు చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వరంగల్ జిల్లా శాయంపేటకు చెందిన అల్లం రవీందర్




నాగపూర్‌కు చెందిన ఆశిష్ ఠాకుర్ అనే వ్యక్తితో కలసి దొంగమందు విక్రయించేవారు. వీరికి ఖమ్మంకు చెందిన సాబీర్‌పాషా పరిచయం కాగా వారందరు కలసి స్పిరిట్‌తో మద్యం తయారుచేసి విక్రయించాలని పథకం రచించారు. ఈ క్రమంలో ఆశీష్ ఠాకుర్‌కు రూ.1లక్ష 50వేలు ఇచ్చి స్పిరిట్ తెప్పించారు. వీరు వరంగల్‌కు చెందిన ములుగు రాజు, గార్లమండలం పెద్దకిష్టాపురంకు చెందిన ఒర్సు గోపాల కృష్ణ, జక్కుల రమేష్‌లతో కలసి మహబూబాబాద్ పట్టణంలోని జ్యోతిబసు నగర కాలనీలో ఇనాని రాజగోపాల్ అనే అతనికి ఎలక్ట్రిక్ స్టోర్ కోసం రూం కావాలని అబద్దం చెప్పి నెలకు రూ.27వేలు కిరాయికి తీసుకొని అట్టి గోదాములో స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు తెలిపారు. తయారు చేసిన నకిలీ మద్యాన్ని ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ చుట్టూప్రక్కల విక్రయించడానికి రెండు కార్లు తీసుకొచ్చి మద్యం తీసుకెళ్లడానికి సిద్దంగా ఉన్న సమయంలో పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. వీరిలో వరంగల్‌కు చెందిన రామ్‌తేజ, నాగపూర్‌కు చెందిన ఆశీష్ ఠాకుర్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి నుండి రెండు కార్లు, 56కాటన్ల నకిలీ మద్యం సీసాలు, 450ఖాళీ బాటిల్స్, 60లీటర్ల స్పిరిట్, 2డ్రమ్ములు, 1టబ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఈ కేసును చాకచక్యంగా చేదించిన సిఐ, ఎస్సైలను జిల్లా ఎస్పి, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లు అవార్డులతో సత్కరించారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కిరణ్‌నాయక్, టౌన్ సిఐ గట్ల మహేందర్‌రెడ్డి, ఎక్సైజ్ సిఐ చిరంజీవి, ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, టౌన్ ఎస్సైలు అశోక్, వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ఎస్సైలు నాగేశ్వరరావు, ఎక్సైజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

విద్యార్థుల ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్యాల గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులను, మరుగుదొడ్లను, చుట్టూ పరిసరాలను పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. వంటగదిని, డైనింగ్ హాల్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులు విద్యనుఅభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని, టీచర్‌లు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలన్నారు. కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## కేసీఆర్ పాలనే రైతులకు శ్రీరామరక్ష

**-అవగాహన లేని సిఎం పాలనలో ఆగమాగం అవుతున్న రైతన్నలు**

**-పొల్లాల్లో ఉండాల్సిన రైతులు రోడ్డెక్కిన వైనం**

**-రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన**

**-మాజీ మంత్రి సత్యవతిరాథోడ్**

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు22,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అవగాహన లేని సిఎం పాలనలో యూరియా కోసం రైతులు కాళ్ళు అరిగేలా తిరుగుతూ ఆగమాగమవుతున్నారని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ మండిపడ్డారు. శుక్రవారం స్థానిక కంకరబోర్డు ప్రధాన రహదారిపై రైతులతో కలసి బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి రైతులు యూరియా కోసం పడిగాపులు గాస్తుంటే రైతన్నల ఆర్తనాదాలు ప్రభుత్వానికి వినిపించడం లేదా అన్నారు. ఈ సీజన్‌లో నాట్లు వేయాల్సిన రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ఏ ఒక్క రోజైనా రైతులు నీళ్లకు గాని, యూరియా బస్తాలకు గాని, కరెంట్‌కు గాని రోడ్డెక్కిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మళ్ళీ పాత రోజులు వచ్చాయని కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చేతగాని ప్రభుత్వం రైతుల గోస పుచ్చుకుంటున్నారని అన్నారు. జిల్లాలో రైతులు యూరియా కోసం ధర్నాకు దిగుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు ఎక్కడున్నారని ప్రశ్నించారు. రైతులు నిద్రాహారాలు మాని లైన్లలో చెప్పులు పెట్టి అవస్థలు పడుతున్న తీరు చాలా బాధాకరం అన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం 16స్థానంలో ఉంటే కేసీఆర్ పది సంవత్సరాల పాలనలో అది మొదటి స్థానానికి చేరుకుందని అన్నారు. రైతుల పట్ల ప్రేమ లేని సిఎం రాష్ట్రానికి దాపురించారని అన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. రైతులకు కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని మాజీ మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి రైతులకు యూరియా వెంటనే అందించాలని కోరారు. అనంతరం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల ధర్నా వద్దకు చేరుకొని మాజీమంత్రితో మాట్లాడి టోకెన్లు ఇచ్చిన రైతులకు యూరియా సరఫరా చేస్తామని టోకెన్లు ఇవ్వని వారికి ఇప్పుడు ఇస్తామని చెపడంతో ధర్నా విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పరపతి సంఘంలో ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి

**-తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్**

**కాటారం, ఆగష్టు 22, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రజా ఫ్రంట్(టిపిఎఫ్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ..కాటారం డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, తాడిచర్ల బ్యాంకులో వరి కొనుగోలు చేసే క్రమంలో రైతుల దగ్గర తాలు పేరుతో ఒక క్వింటాలుకు సుమారుగా 8కేజీల వరకు కటింగ్ చేశారని ఆరోపించారు. సన్న వడ్ల కొనుగోలులోని బోనసులు గ్రామ స్థాయిలో రైతుల ఖాతాలోనే జమ కాలేదని రైతులు లబోదిబోమంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీలోనే బ్యాంకులో ఉన్నటువంటి సీఈఓ తమ దగ్గరి వాళ్లకు తప్ప, మిగతా రైతులకు ప్రభుత్వానికి నివేదిక పంపకపోవడం వలన చాలామంది రైతులు రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత బ్యాంకుల పైన అందులోని పనిచేసే సీఈవోలు నిర్ల క్ష్యం వహించారని ఆరోపించారు. వర్షాకాలం సీజన్ నుండి యూరియా బస్తాలు రైతులకు అందుబాటులో లేకుండా ప్రైవేటు ఫెర్టిలైజర్ల షాపులతో కుమ్మక్కైనటువంటి బ్యాంకు సీఈఓలను తొలగిస్తూ, వాళ్లపైన ఉన్నత స్థాయిలో విచారణ జరిపించాలని కిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత ఐక్య యువజన సమాఖ్య(యువైఎఫ్ఐ) అక్కల బాపు యాదవ్, ముదిరాజు మహాసభ జిల్లా నాయకులు అక్కినవేణి సమ్మయ్య, యాదవ మహాసభ జిల్లా నాయకులు పంచిక మల్లేష్ యాదవ్, దళిత నాయకులు కన్నూరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ ప్రభుత్వ కలాశాల (స్వయం) లో ఐ సెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ సెంటర్ ఏర్పాటు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 22:*

కాకతీయ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఎం బి ఏ, ఎం సి ఏ కోర్సుల అడ్మిషన్స్ కోసం ఐ సెట్ క్వాలిఫై ఐన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ శుక్రవారం నాడు పారంభమ్మైంది. వెరిఫికేషన్ ప్రక్రియను ప్రిన్సిపాల్ ప్రొ. జి. శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్తులు వారి స్లాట్ సమయంలో తగిన దృవ పత్రాలతో వచ్చి, వెరిఫికేషన్ పూర్తి చేసు కోవాలన్నారు. ఈ కార్య క్రమలో ఐసెట్ హెల్ప్ లైన్ సెంటర్ కోఆర్డినేటర్ డా. యం. రహదుమిల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఆఫీసర్లు డా. డి. వెంకన్న, డా.డి. మీరన్న టెక్నికల్ సపోర్టర్ సాగర్, శ్రవణ కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు,

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఇన్స్పైర్ మానాక్ పై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ ఆగస్టు 22 :*

స్థానిక హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్– డి. పి. ఎస్ (ప్రైమరీ) లో శనివారం రోజున ఇన్స్పైర్ మానాక్ 2025 - 26 సంవత్సరానికి విద్యార్థుల సృజనాత్మక ప్రాజెక్టులు, ప్రదర్శన అంశాలను కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖకు పంపడం కోసం ఆన్లైన్ నామినేషన్ కార్యక్రమంపై పాఠశాల ఇన్స్పైర్ ఇంచార్జి ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి ప్రకటనలో తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమానికి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు (ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు) గల ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్, సాంఘిక సంక్షేమ మరియు అన్ని రకాల గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాలనుండి ఒక ఉపాధ్యాయుడిని పంపుటకై ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇన్స్పైర్ ఆన్లైన్ నామినేషన్ల ప్రక్రియను వేగవంతం చేయడం కోసం పాఠశాల సముదాయము మరియు మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసినందున ఆయా కమిటీలలో ఉన్న ఉపాధ్యాయులు కూడా ఇప్పటివరకు వారికి కేటాయించిన పరిధిలో నామినేషన్ల ప్రగతి వివరాలతో పాటు వారి వారి పాఠశాలల తరపున తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. ఉదయం 9.30 నుండి 1.00 వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి, దామెర, హన్మకొండ, హసన్పర్తి, ఐనవోలు, కాజీపేట మండలాల ఉపాధ్యాయులకు మరియు మధ్యాహ్నం 2.00 నుండి 5.00 వరకు ఆత్మకూరు, ధర్మసాగర్, ఎలుకతుర్తి, కమలాపూర్, నడికుడ, పరకాల, శాయంపేట, వేలేరు మండలాల ఉపాధ్యాయులు హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా సైన్స్ అధికారి. ఎస్. శ్రీనివాస స్వామిని 9490112848 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం గూడూరు యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా రావుల సత్యనారాయణ తిరిగి ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా కొమా ండ్ల చంద్రారెడ్డి, కోషాధికారిగా జక్కోజు జనార్థన్, ఉపాధ్యక్షులుగా చెన్నబోయిన ఉప్పలయ్య, మందుల వరమ్మ, కార్యదర్శులుగా వాసం భద్రయ్య, పొడుగు కృష్ణమూర్తి, ధనసరి వెంకటాద్రిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. గూడూరులోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఈ నూతన కార్యవర్గ ఎన్నికకు జి నారాయణ, ఆర్ వెంకట రెడ్డిలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించినట్లు నూతన అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మైస నాగయ్యతో పాటు వి సోమయ్య, ఐవిరమణయ్య, జగన్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బుర్రి కొమురయ్య, దోని యాదగిరి, వివిచారి, చంద్రమౌళి, కట్టమల్లు పాల్గొన్నారు.


## కనువిందుగా శివపార్వతుల కళ్యాణం

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

స్తానిక సనాతన శివాలయంలో గురువారం రాత్రి నిర్వహించిన శివపార్వతుల లఘు కళ్యాణోత్సవం భక్తులను అలరించింది. మాస శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఈ కళ్యాణ వేడుకను ఆలయ అర్చకులు నిర్వహించారు. మంగళహారతులతో కళ్యాణ వేడుకకు హాజరైన భక్తులు భక్తి ప్రపత్తుల మధ్య కళ్యాణోత్సవాన్ని తిలకించారు. కళ్యాణోత్సవానికి ముందు ఆలయంలో ప్రత్యేక అర్చనలు, హోమాలు నిర్వహించారు. శివాలయ కమిటి, శివాంశసేవాసమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో ఆయా కమిటీల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## బోల్తా పడ్డ ట్రాక్టర్ ట్రాలీ

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*



వేప కర్ర లోడ్‌తో వెళుతున్న ఓ ట్రాక్టర్ ట్రాలీ గూడూరు మండల పరిషత్ కార్యాలయం ముందు శుక్రవారం రాత్రి బోల్తా పడింది. చంద్రుగూడెం నుండి జాతీయ రహదారిపైకి ఎక్కే చోట బాగా ఎత్తుగా ఉండడంతో వేప కర్రతో నిండుగా ఉన్న ట్రాలీ ప్రమాదవశాత్తు బోల్తా కొట్టింది. ఈ వేప కర్రను వరంగల్‌కు తరలిస్తున్నట్లు తెలిసింది. కాగా ఆ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది.

## గూడూరుకు చేరిన ఎస్ఎఫ్ఐ జీపు యాత్ర

*గూడూరు, ఆగస్టు 22, ప్రభాతవార్త*

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన జీపు యాత్ర శుక్రవారం గూడూరుకు చేరింది. ఈ సందర్భంగా యాత్ర బృందం స్థానిక ఆశ్రమ పాఠశాలలను, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. గూడూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా స్థానిక బస్టాండ్ ప్రాంగణం బురదమయంగా ఉన్న పరిస్థితికి నిరసనగా బురదలో నాటు వేసి నిరసన తెలిపారు. బస్టాండు ప్రాంగణాన్ని వెంటనే సిసి చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో కూడా మొరం పోయించి చదును చేయించాలని కోరారు. ఈ జీపుజాతాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు పలువురు ఆ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు

## కొలువుదీరిన ఐలోని మల్లన్న ఆలయ నూతన పాలకవర్గం

*ఐనవోలు,ప్రభాతవార్త*



ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వా మి దేవస్థానం నూతన పాలక వర్గం శుక్రవారం కొలువుదీరా రు.కాగా ట్రస్ట్ బోర్డు 15 మంది కమిటీ సభ్యులను ఒక ఏడాది కాల పరిమితితో నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మ దాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఈ నెల 1 8 న ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు వరంగల్ డివిజనల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ 12 మంది కమిటీ సభ్యులతో ప్ర మాణ స్వీకారం చేయించా రు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ గా కమ్మగోని ప్రభాకర్ ను ధర్మకర్తల మండల సభ్యు లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గా ప్ర భాకర్ బాధ్యతలు స్వీకరించా రు.కార్యక్రమానికి ముఖ్య అతి థు లుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మ న్ మార్నేని రవీందర్ రావు హా జరు కాగా వీరికి ఆలయ ఈవో కందుల సుధాకర్,అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్ తో కలిసి ఆలయ కమిటీ సభ్యులు స్వా మివారిని దర్శించుకోగా అ ర్చకులు ఆశీర్వచనం చేసి స్వా మి వారి శేష వస్త్రాలతో సత్క రించి తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం నూతన పా లకవర్గం సభ్యులకి ఎమ్మెల్యే, టెస్కాబ్ చైర్మన్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ మాట్లాడారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది క లగకుండా ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తారన్నారు.స్థానికుడ్ని కాకపోయినా నాపై నమ్మకంతో ఆలయ చైర్మన్ పదవి అప్పగిం చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. .

## పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనుల జాతరు

*రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 22*

కమిషనర్ ,పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ ప్రభుత్వం మరియు గౌరవ పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి ఆదేశానుసారం పనుల జాతర 2024 2025 భాగంగా భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న మండల అధికారులు రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో నిబిళీ కింద ముద్రబోయిన రమ వెంకటేశ్వర్లు గారికి క్యాటిల్ షెడ్ నిర్మాణానికి ఈరోజు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టిన లీశిదీవీ కిషన్ గారు తిశివీ కుమారస్వామి గౌడ్ గారు తివీ వీరభద్రం గారు, గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార పాల్గొని లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి మండల బీసీల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి సీనియర్ నాయకులు జినుగు సోమిరెడ్డి గుడి రామచంద్రారెడ్డి శీలా ఎల్లారెడ్డి ,ఆడెపు నరసింహారాములు అమృత నాగయ్య ,యూత్ అధ్యక్షుడు బండి రమేష్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, భజన శంకరయ్య, తాళ్లపల్లి నారాయణ, మెరుగు రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## యూరియా కొరతతో రైతుల గోస

*హసన్ పర్తి, ఆగస్టు 22, ప్రభాతవార్త.*



రైతుల గోస విని వెంటనే స్పందించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం హసన్ పర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము గోడౌన్ ను సందర్శిం చి రైతుల దీన స్థితి కి చలించి పై అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేసి తక్షణమే యూరియా ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు.రైతులు పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్నామని, ఉదయం 3 గంటలకు వచ్చామని రైతులు తమ గోసను వెలిబుచ్చారు.ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూప్రజాపాలన అని ప్రజలని ఈ ప్రభుత్వం ప్రజలని రాక్షసులు గా వేదిస్తున్నారని,కెసిఆర్ హయాంలో రాజులుగా బ్రతికిన రైతులు ఈ దూర్మార్గపాలనలో రైతులు ఎరువులకోసం అధికారుల కాళ్లు పట్టుకుం నే స్థితికి తీసుకొచ్చారని మాజీ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఒకప్పుడు తెలంగాణ లో రైతు రాజ్యంగా ఒక వెలుగు వెలగగా నేడు రాక్షస రాజ్యం నడుస్తుందని, ఎరువుల సరఫరా లో అటు కేంద్రప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు.

## వయో వృద్ధులు సంఘటితంగా ఉండీ వారి హక్కులు సాధించుకోవాలి'

' జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ ద్వీ. కే. పట్టాభి రామారావు.

*ప్రభాతవార్త సుబేదారి:*

"జిల్లా ప్రజా పరిషత్ ప్రాంగణం లో గల వయో వృద్ధుల డే కేర్ సెంటర్ ని వృద్ధులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ద్వీ. కే. పట్టాభి రామారావు సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ , హనుమకొండ వారు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవమ్ సందర్భంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు లో మాట్లాడుతూ సమాజంలో ఉద్యోగ భాద్యత నిర్వర్తించిన తర్వాత జీవితం అయిపోయింది అని అనుకోవద్దు, అప్పుడే అసలు జీవితం ప్రారంభం అవుతుందని చెప్పారు. మీకు అనుభవం, సమర్ధత వుంది మరియు నిర్ణయాలు తీసుకోగల విజ్ఞత వుంది అది మీ కుటుంబానికి మరియు సమాజానికి అవసరం అని తెలిపారు. కుటుంబంలో నిర్ణయాలు తీసుకునేపుడు ఒక అనుభవం కల మీలాంటి వ్యక్తి మరియు యువకుడు కలిసి తీసుకుంటే అవి సఫలం అవుతాయని తెలిపారు. వయో వృద్ధులు వారానికి ఒకసారి ఈ లాంటి రోజువారీ చికిత్స కేంద్రంలో (డే కేర్ సెంటర్) కలిసి మీకు కావాల్సిన హక్కులు చర్చించి తెలపాలని మరియు సమాజానికి మార్గనిర్దేశనం చేయాలనీ కోరారు. అలాగే త్వరలో ఈ కేంద్రంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి క్షమా దేష్పాండే, కార్యదర్శి, న్యాయ సేవాధికార సంస్థహనుమకొండ, శ్రీ బి. రామలింగం మరియు శ్రీమతి జు. ఉషాక్రాంతి సీనియర్ న్యాయమూర్తులు, శ్రీమతి అనిత రెడ్డి జిల్లా ట్రిబ్యునల్ సభ్యులు, శ్రీ ద్వీ. చిరంజీత్ రెడ్డిప్రెసిడెంట్, బన్ను ఆరోగ్య సేవ సొసైటీ, శ్రీ. గి. యుగేందర్ మరియు శ్రీ. దేవాచారి సెక్రెటరీస్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్, డాక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.